www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -74 ఆదివారం 28 జూన్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## రాష్ట్రాల అధికారాలను లాక్కునేందుకు

# కేంద్రం కుట్ర

**వీబీ గ్రామ్ జీని అంగీకరించం**

**కర్నాటక, కేరళం రాష్ట్రంతో కలిసి ఉమ్మడి పోరాటానికి సిద్ధం**

**జులై 2న రాష్ట్ర క్యాబినెట్‌లో తుది నిర్ణయం**

**మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి**



**హైదరాబాద్‌జూన్ 27: (ప్రజావినికిడి):**
వీబీ గ్రామ్ జీ చట్టం2025ను తెలంగాణ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ యధాతథంగా అంగీకరించబోదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం రెండో సమావేశం నిర్వహించారు. మంత్రులు దనసరి అనసూయ సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, గడ్డం వివేక్ వెంకటస్వామి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనోపాధికి వెన్నెముకగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ రాష్ట్రాల అధికారాలను కేంద్రం హరిస్తోందని విమర్శించారు. ఇది కేవలం ఉపాధి హామీ చట్ట సవరణ మాత్రమే కాదనీ, భారత రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తిపైనే జరుగుతున్న ప్రత్యక్ష దాడి అని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను క్రమంగా తగ్గించి, గ్రామీణాభివృద్ధిపై రాష్ట్రాల పాత్రను నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతోనే కేంద్రం ఈ చట్టాన్ని తీసుకొస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ పేదల భవిష్యత్‌ను తాకట్టు పెట్టే చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయదని తేల్చి చెప్పారు. అవసరమైతే ఈ చట్టంపై సుప్రీంకోర్టులో సవాలు చేసే అంశాన్ని**మిగతా 2లో...**

# సీషెల్స్‌కు మోడీ

**ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు**


**అత్యంత వృద్ధ తాబేలుతో ప్రధాని మోదీ భేటీ**

**194 ఏళ్ల 'జొనాథన్' నివసిస్తున్న బొటానికల్ గార్డెన్స్‌కు సందర్శన**

**పర్యావరణ పరిరక్షణకు గుర్తుగా మొక్కను నాటిన ప్రధాని**

**భారత్-సెషెల్స్ దౌత్య సంబంధాలకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పర్యటన**





**న్యూఢిల్లీ,జూన్ 27: (ప్రజావినికిడి):**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సెషెల్స్ పర్యటనలో ఒక ప్రత్యేక అతిథిని కలిశారు. ప్రపంచంలోనే అత్యంత పెద్ద వయసు భూచర జీవిగా గిన్నిస్ రికార్డుల్లోకెక్కిన 'జోనాథన్' అనే తాబేలుతో ఆయన భేటీ అయ్యారు. సెషెల్స్ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మోదీ, ఈ సందర్భంగా అక్కడి జాతీయ బొటానికల్ గార్డెన్స్‌ను సందర్శించి ఈ అరుదైన జీవిని చూశారు.సుమారు 194 ఏళ్ల వయసున్న జోనాథన్, 1832లో జన్మించినట్లు అంచనా**మిగతా 2లో...**

## సర్ కార్యక్రమాన్ని సీరియస్‌గానే తీసుకోవాలి

**అర్హుల ఓట్లు తొలంగించకుండా చూసుకోవాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



## పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు

# తేడా తెలియదా?

**బాధ్యతాయుత పదవిలో ఉన్న ఎంపి ఇలాగేనా వ్యాఖ్యలు**

**అసదుద్దీన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,జూన్ 27:(ప్రజావినికిడి):**
ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ భారత పాస్‌పోర్టులు, పౌరసత్వంపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక ప్రజాప్రతినిధిగా, న్యాయవాదిగా ఉన్న అసదుద్దీన్‌కు పాస్‌పోర్టుకు, పౌరసత్వానికి మధ్య ఉన్న చట్టపరమైన తేడాలు తెలిసి ఉండాలని ఆయన హితవు పలికారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారు బాధ్యతాయుతంగా మాట్లాడాలని పేర్కొన్న కిషన్ రెడ్డి.. ప్రజలను తప్పుదారి పట్టించే ముందు అసదుద్దీన్ ఒవైసీ పౌరసత్వ చట్టం1955, పాస్‌పోర్ట్ చట్టం1967లను మరోసారి క్షుణ్ణంగా**మిగతా 2లో...**



## రెండేళ్లలో 500 నగరాలకు

# భారత్ ట్యాక్సీ సేవలు

**గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన కేంద్రమంత్రి : అమిత్ షా**

**రాబోయే రెండేళ్లలో దేశంలోని 500కు పైగా నగరాలకు సేవలు విస్తరించనున్నట్లు ప్రకటన**




**న్యూఢిల్లీ,జూన్ 27: (ప్రజావినికిడి):**
రవాణా రంగంలో సహకార స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో 'భారత్ ట్యాక్సీ' దేశవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించబోతోందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. రాబోయే రెండు సంవత్సరాల్లో దేశంలోని 500కు పైగా నగరాలు, పట్టణాల్లో ఈ సహకార మొబిలిటీ **మిగతా 2లో...**

## హైదరాబాద్‌లో

# 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'

**హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఓ ప్రధాన రోడ్డుకు ట్రంప్ పేరు**

**పదవిలో ఉన్న అమెరికా అధ్యక్షుడికి ఈ తరహా గౌరవం చరిత్రలో ఇదే తొలిసారన్న ట్రంప్**

**అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అధికారికంగా బోర్డు ఆవిష్కరణ**

**అమెరికన్ దిగ్గజ సంస్థల కార్యాలయాలకు సమీపంలోనే ఈ కొత్త అవెన్యూ**

**ఇరు దేశాల బంధానికి ప్రతీకగా రోడ్డు పేరు మార్చామన్న డిప్యూటీ సీఎం భట్టి**






## ముగ్గురు సిఎంలు ఏం మాట్లాడుకున్నారు ?

**ఆ చీకటి ఒప్పందం ఏమిటో ప్రజలకు చెప్పండి**

**తెలంగాణ హక్కులుకు భంగం వాటిల్లేలా రేవంత్ నిర్ణయాలు**

**మరోమారు విమర్శలు గుప్పించిన హరీష్ రావు**

**హైదరాబాద్,జూన్ 27: (ప్రజావినికిడి):**
:ఇటీవల కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన చీకటి ఒప్పందాలు ఏంటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో మూడు రాష్ట్రాల సీఎంలు, నీటి పారుదల శాఖ **మిగతా 2లో...**

## అమరావతిలో వైసీపీ నేతలపై

# కోడిగుడ్లతో దాడి



**అమరావతికి వైకాపా నేతల రాకతో ఉద్రిక్తత**

**వారి పర్యటనను అడ్డుకుని తిప్పిపంపిన రైతులు**

**అమరావతిలో పర్యటించే అధికారం లేదని ఉద్ఘాటన**

**అప్పుడేమో మూడు రాజధానులు..ఇప్పుడేమో మావిగన్**

**వైకాపా నేతలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

**పరస్పర దాడులతో పోలీసుల రంగప్రవేశం**

**అమరావతి,జూన్ 27: (ప్రజావినికిడి):**
అమరావతి ప్రాంతంలో వైసీపీ నేతల పర్యటన ఉద్రిక్తతకు దారితీసింది. శనివారం పెనుమాక సందర్శనకు వచ్చిన వైసీపీ నేతల బృందాన్ని ఉండవల్లి వద్ద రాజధాని రైతులు అడ్డుకున్నారు. వాహనాలు ముందుకు**మిగతా 2లో...**

# సర్ కార్యక్రమాన్ని సీరియస్‌గానే తీసుకోవాలి

## అర్హుల ఓట్లు తొలంగించకుండా చూసుకోవాలి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**రంగారెడ్డి,జూన్ 27:(ప్రజావినికిడి):**కార్యకర్తలే కథానాయకులై కదం తొక్కితే ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ పార్టీకే మెజారిటీ వస్తదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం,ఎస్ఐఆర్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కార్యకర్తలు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలన్నారు.

అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. డిజిటల్ రూపంలో పార్టీ సభ్యత్వ నమోదును పెద్దఎత్తున విజయవంతం చేయండిప్రతి కార్యకర్తకు పార్టీ తరపున ప్రత్యేక గుర్తింపు కార్డును ఇస్తామన్నారు. ఈ గుర్తింపు కార్డుతో కార్యకర్తలు ఎక్కడికెళ్లినా గౌరవం లభిస్తదన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి? ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహేశ్వరంలో బీఆర్ఎస్ కార్యకర్తల జోష్ చూస్తుంటే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిపోయిన భావన కలుగుతోందని.. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయిపోయారని అనిపిస్తోందన్నారు. మహేశ్వరంలో మరోసారి సబితమ్మ గెలుపు తథ్యమని తేలిపోయింది. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. కాంగ్రెస్ బంగాళాఖాతంలో కలిసేది పక్కా . బ్రహ్మాండంగా బీఆర్ఎస్ గెలిచేది పక్కా.. రాష్ట్రంలో గులాబీ జెండా ఎగిరేది పక్కా తెలంగాణ నలుదిశలా ఒకే నినాదం మారుమోగుతోంది. అదే కాంగ్రెస్ పోవాలె.. కేసీఆర్ రావాలే. రాష్ట్రంలో వికాసం పోయింది.. విధ్వంసం, విషాదం మాత్రమే మిగిలిందన్నారు. కేసీఆర్ కిట్ పోయింది.. కరెంటు కోతల కాలం వచ్చింది.రైతుబంధు పోయింది.. రాహుల్ బంధు వచ్చింది. రాష్ట్రంలో సంక్షేమ పథకాల పాతర.. కుంభకోణాల జాతర నడుస్తోంది. సీఎంగా రేవంత్ ఉన్నా.. ప్రజలు కేసీఆర్ తలుచుకుంటున్నరని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణలో ఉద్యమంలో మహేశ్వరం ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్య ఓయూ వద్ద రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేశారు. ఎంతోమంది అమరవీరుల త్యాగాల స్ఫూర్తితోనే.. పదేళ్ల పాలన సాగింది. ప్రజాసంక్షేమం.. ప్రగతిపథం.. రెండు జోడెడ్లలా ముందుకు సాగాయి. ఇవాళ బీఆర్ఎస్ ఓడిపోవడం వల్ల ఎవరు నష్టపోయారో ఆలోచించండి. కేసీఆర్‌కు పదవులు కొత్త కాదు. ఎన్నో పదవులను త్యాగం చేశారని.. 50 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కేసీఆర్ సొంతం కేటీఆర్ పేర్కొన్నారు.

# అమరావతిలో వైసీపీ నేతలపై కోడిగుడ్లతో దాడి

మొదటిపేజీ తరువాయి

వెళ్లకుండా రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'రాజధాని ద్రోహి జగన్, గో బ్యాక్' అంటూ రైతులు నినాదాలు చేశారు. వైసీపీ నేతలు ఏ మొహం పెట్టుకుని రాజధానికి వస్తారని ప్రశ్నించారు. మావిగన్ వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి వైసీపీ నేతల పర్యటనకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు.ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. వైకాపా నేతలు గో బ్యాక్ అంటూ పెనుమాక, కృష్ణాయపాలెంలో రైతులు ర్యాలీ నిర్వహించారు. రాజధానిగా అమరావతిని అంగీకరించాకే పర్యటించాలని డిమాండ్ చేశారు. రాజధాని ప్రాంతంలో రైతుల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైకాపా ప్రయత్నిస్తోందని ఆ ప్రాంత వాసులు ఆరోపించారు. ఇందులో భాగంగానే గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నాయకులతో ఆ పార్టీ.. రాజధాని పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసిందని విమర్శించారు. ఈ కమిటీ శనివారం రాజధాని ప్రాంతంలోని పెనుమాక పర్యటనకు రావడంతో రైతులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. అమరావతి జేఏసీ ఆధ్వర్యంలో ఉండవల్లి, పెనుమాక ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వైకాపా నేతలు ప్రకాశం బ్యారేజీ నుంచి ఉండవల్లి వద్దకు రాగానే రైతులంతా వెళ్లి అడ్డుగా నిల్చున్నారు. పేర్ని నాని, లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్ తదితరులపై రైతుల తిరుగుబడ్డారు. మూడు రాజధానుల పేరుతో ఐదేళ్ల పాటు కాలయాపన చేసి, అమరావతిని విధ్వంసం చేసిన వైకాపా నేతలకు రాజధాని గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు .. అధికారం పోయాక మావిగన్ అని గందరగోళం చేసే చర్యలు మానుకోవాలని హితవు పలికారు. రాజధానిగా అమరావతిని అంగీకరించిన తర్వాత మాత్రమే ఇక్కడ అడుగు పెట్టాలని స్పష్టం చేశారు. రైతులను తోసుకుంటూ వైకాపా నేతలు ముందుకువెళ్లేందుకు ప్రయత్నించగా.. ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఓ దశలో రాళ్లు విసురుకున్నారు. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితి చక్కదిద్దారు. రైతులను, వైకాపా నేతలను చెరో వైపునకు పంపించారు. రైతులు వైకాపా నేతల వెంటపడటంతో పోలీసులు వారిని నిలువరించారు. వైకాపా నేతలు వెళ్లిపోవాలని.. లేకపోతే ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉందని చెప్పి అక్కడి నుంచి పంపించి వేశారు. రాళ్ల దాడిలో ఓ కానిస్టేబుల్ గాయాలైనట్లు సమాచారం. అమరావతిని రాజధానిగా అంగీకరించిన తర్వాతే పర్యటించాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. రైతులను తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు వైసీపీ నేతలు, కార్యకర్తలు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రాజధాని రైతులు, వైసీపీ శ్రేణుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. అనంతరం ఇరువర్గాల మధ్య రాళ్ల దాడులు జరిగాయి. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ గాయపడగా, ఆయనను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు పోలీసులు భారీగా మోహరించి భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ సందర్భంగా రాజధాని రైతులు మాట్లాడారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న తమపై వైసీపీ శ్రేణులే కోడిగుడ్లతో దాడి చేశాయని ఆరోపించారు. అలాగే వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉండవల్లి సెంటర్‌తో పాటు పెనుమాక, కృష్ణాయపాలెం ప్రాంతాల్లో కూడా రైతులు నిరసన ర్యాలీలు నిర్వహించారు. అమరావతి రాజధాని అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని రైతన్నలు స్పష్టం చేశారు. మరోవైపు, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరిస్థితి ప్రస్తుతం అదుపులో ఉన్నప్పటికీ, అమరావతి ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది

# రాష్ట్రాల అధికారాలను లాక్కునేందుకు కేంద్రం కుట్ర

మొదటిపేజీ తరువాయి

కూడా ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోందని చెప్పారు. సమాఖ్య వ్యవస్థను విశ్వసించే ఇతర రాష్ట్రాలతో కలిసి ఉమ్మడి పోరాటానికి సిద్ధంగా ఉన్నామని ఉత్తమ్ పేర్కొన్నారు. కర్నాటక, కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రులతో సంప్రదింపులు జరిపి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని అన్నారు. సమావేశంలో పాల్గొన్న 20 పౌరసంఘాలు కేంద్ర ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం స్వంత ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావాలని వారు సూచించారని చెప్పారు. 60 రోజుల ఉపాధి పరిమితిని పూర్తిగా వ్యతిరేకిస్తూ, ప్రతి గ్రామీణ కుటుంబానికి కనీసం 200 రోజుల ఉపాధి కల్పించాలనీ, చట్టబద్ధ కనీస వేతనాలు చెల్లించాలని పౌరసంఘాలు ప్రభుత్వాన్ని కోరాయని మంత్రి వివరించారు. కేంద్రం ప్రతిపాదించిన 60:40 నిధుల భాగస్వామ్య విధానం తెలంగాణపై వేల కోట్ల రూపాయల అదనపు భారాన్ని మోపే ప్రమాదం ఉందనీ, ఈ అంశాన్ని రాష్ట్ర న్యాయశాఖ క్షుణ్ణంగా పరిశీలిస్తుందని తెలిపారు. పనితీరు బాగున్న రాష్ట్రాలను శిక్షిస్తూ, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించేలా కేంద్రం రూపొందించిన నిధుల కేటాయింపు విధానం అన్యాయమన్నారు. ఈ అంశంపై జులై 2న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన వెల్లడించారు. సమీక్షలో పంచాయతీ రాజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి దానకిశోర్, కమిషనర్ డి.దివ్య తదితరులు పాల్గొన్నారు.

# పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు తేడా తెలియదా?

మొదటిపేజీ తరువాయి

అధ్యయనం చేయాలని సూచించారు. అసదుద్దీన్ వ్యాఖ్యలు చట్టంపై ఆయనకున్న అవగాహన లోపాన్ని, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నాన్ని సూచిస్తున్నాయని మండిపడ్డారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణను కొందరు తప్పుగా చిత్రీకరిస్తున్నారని కిషన్ రెడ్డి

స్పష్టం చేశారు. విదేశాంగ శాఖ వివరణ ప్రకారం భారత పాస్‌పోర్టు విలువలేనిదని అర్థం కాదని, పాస్‌పోర్టు ఒక్కటే భారత పౌరసత్వానికి తుది, ఖచ్చితమైన ఆధారం కాదని మాత్రమే ప్రభుత్వం పేర్కొందని ఆయన వివరించారు. భారత పౌరసత్వం అనేది ఎల్లప్పుడూ భారత రాజ్యాంగం , పౌరసత్వ చట్టం1955 ప్రకారమే నిర్ణయించబడుతుందని స్పష్టం చేశారు. పాస్‌పోర్ట్ చట్టం1967 ప్రకారం పాస్‌పోర్టు అనేది ప్రధానంగా విదేశీ ప్రయాణాల కోసం ఉపయోగించే ఒక పత్రం (÷సజీలు ఆనీఇ-బీపునిబి) మాత్రమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఆ చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం.. ప్రజాహితం దృష్ట్యా భారత పౌరుడు కాని వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వం పాస్‌పోర్టు లేదా ట్రావెల్ డాక్యుమెంట్‌ను జారీ చేసే ప్రత్యేక అధికారాన్ని కలిగి ఉంటుందని గుర్తుచేశారు. గతంలో కూడా ఇటువంటి ప్రత్యేక సందర్భాలు ఉన్నాయని, అందువల్ల పాస్‌పోర్టును మాత్రమే పౌరసత్వానికి తుది ప్రాతిపదికగా పరిగణించలేమని చెప్పారు. ఇది ఇప్పటికప్పుడు తెచ్చిన కొత్త నిబంధన కాదని, 1967లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. దాదాపు 60 ఏళ్లుగా అమల్లో ఉన్న చట్టపరమైన అంశాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వంపై నెట్టడం అవగాహన లోపమో, లేదా వాస్తవాలను దాచిపెట్టే కుట్రో అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసత్వ చట్టం1955 ప్రకారం ఒక వ్యక్తికి భారత పౌరసత్వం అనేది జననం, వంశపారంపర్యం, నమోదు లేదా నేచురలైజేషన్ పక్రియల ద్వారా మాత్రమే లభిస్తుందని కిషన్ రెడ్డి వివరించారు. గతంలో 2013లో బొంబాయి హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ.. పాస్‌పోర్టు, జనన ధృవీకరణ పత్రం వంటి పత్రాలు మాత్రమే పౌరసత్వాన్ని నిరూపించడానికి పూర్తిగా సరిపోవని న్యాయస్థానం స్పష్టం చేసిందని, దేశంలోని ఇతర హైకోర్టులు కూడా ఇదే సూత్రాన్ని అనుసరించాయని గుర్తుచేశారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎలాంటి కొత్త విధానాన్ని లేదా నిబంధనను ప్రకటించలేదని, దేశ చట్టాలు, న్యాయస్థానాలు ఇప్పటికే స్పష్టం చేసిన పాత అంశాన్నే మరోసారి పునరుద్ఘాటించిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

------

# హైదరాబాద్‌లో 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'

**హైదరాబాద్ జూన్ 27: (ప్రజావినికిడి):**

హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని యూఎస్ కాన్సులేట్ ప్రధాన రహదారికి తెలంగాణ ప్రభుత్వం 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా నామకరణం చేసింది. ఈ అసాధారణ గౌరవం పట్ల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హర్షం వ్యక్తం చేస్తూ భారతదేశానికి, తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో హైదరాబాద్‌లోని రోడ్డు ప్రారంభోత్సవ చిత్రాలను పంచుకుంటూ ట్రంప్ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. "భారతదేశంలోని హైదరాబాద్‌లో నూతనంగా ఏర్పాటైన 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'.. పదవిలో ఉన్న ఒక అమెరికా అధ్యక్షుడికి ఈ విధంగా గౌరవం దక్కడం చరిత్రలోనే ఇదే తొలిసారి. థాంక్యూ!" అని ఆయన పేర్కొన్నారు.గతంలో 'యూఎస్ కాన్సులేట్ రోడ్డు'గా పిలిచిన నానక్‌రామ్‌గూడ లోని ఈ రహదారి.. అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి ఆనుకుని ఉంటుంది. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి ప్రపంచ ప్రసిద్ధ అమెరికన్ ఐటీ దిగ్గజాల క్యాంపస్‌లు కూడా ఈ రోడ్డు పరిసరాల్లోనే ఉన్నాయి. అమెరికాకు స్వాతంత్ర్యం సిద్ధించి 250 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించిన 'ఫ్రీడమ్ 250' వేడుకల వేదికగా ఈ వారం ప్రారంభంలో నూతన నామకరణ ఫలకాన్ని అధికారికంగా ఆవిష్కరించారు.భారత్-అమెరికా దేశాల మధ్య ఉన్న దృఢమైన ద్వైపాక్షిక సంబంధాలకు, గ్లోబల్ టెక్ హబ్‌గా అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ సాధిస్తున్న వృద్ధికి ఈ నిర్ణయం ఒక నిదర్శనమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. 2025 చివరలో జరిగిన యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్నర్‌షిప్ ఫోరమ్ సదస్సులోనే రేవంత్ రెడ్డి ఈ ప్రతిపాదనను ప్రకటించారు. కాగా, ఈ ప్రతిష్ఠాత్మక బోర్డు ఆవిష్కరణ కార్యక్రమంలో భారత పర్యటనలో ఉన్న అమెరికా రాయబారి సెర్గియో గోర్, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలు స్వయంగా పాల్గొన్నారు.

# ముగ్గురు సిఎంలు ఏం మాట్లాడుకున్నారు ?

మొదటిపేజీ తరువాయి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురే కూర్చుని ఏం ఒప్పందాలు చేసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవేలి, ఏపీలో గుండ్రేవుల ప్రాజెక్టులు కడతామంటుంటే మన ముఖ్యమంత్రి చారిత్రక ఒప్పందం అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గతంలో గుండ్రేవులకు నీళ్లు ఇవ్వబోమని ట్రిబ్యునల్ చెప్తే, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాన్ని రానీయకుండా అడ్డుకున్నామని, కానీ ఇప్పుడు ఏపీ ముఖ్యమంత్రి తన శిష్యుడైన తెలంగాణలో సీఎం అయ్యాడనే ధీమాతో మళ్లీ ఆ ప్రాజెక్టును ముందుకు తెచ్చారని ఆరోపించారు. ఆర్‌డీఎస్ కు పక్కా నీటి కేటాయింపులపై ఏమైనా స్పష్టమైన హామీ వచ్చిందా అని ప్రశ్నిస్తూ, రేవంత్ రెడ్డికి నీటి వాటాలపై కనీస అవగాహన లేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కాంప్రమైజ్ అయినా బీఆర్ఎస్ అస్సలు ఒప్పుకోదని స్పష్టం

చేశారు. గత అరవై ఏళ్లలో కాంగ్రెస్ ఏడాదికి సగటున 4 టీఎంసీల చొప్పున అనుమతులు తెస్తే, బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఏడాది 44 టీఎంసీల చొప్పున పర్మిషన్లు తెచ్చామని గుర్తుచేశారు. మనకు రావాల్సిన 968 టీఎంసీలలో 830 టీఎంసీలకు అనుమతులు తెచ్చుకున్నామని, ఇంకా 138 టీఎంసీల అనుమతులు రావాల్సి ఉందని వివరించారు. ఏపీ ప్రభుత్వం అక్రమంగా 'బనకచర్ల' ప్రాజెక్ట్ నిర్మిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోయిందని, ఆ నిద్రను తట్టిలేపింది బీఆర్ఎస్సేనని చెప్పారు. పాలమూరు పేరిట సమ్మక్క సారక్క ప్రాజెక్టును రేవంత్ రెడ్డి ఎండబెడుతున్నారని, తాగేందుకు మంచి నీళ్లు లేక పాలమూరు తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలోని మేడిగడ్డ గేట్లను రిపేర్ చెయ్యడం చేతకాదు గానీ, తుంగభద్ర గేట్ల రిపేర్ కోసం రేవంత్ రెడ్డి వెళ్తున్నారని విమర్శించారు. హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డికి హిట్లర్ స్ఫూర్తి అయితే, నీళ్ల విషయంలో రోమ్ తగలబడుతుంటే ఫిడేల్ వాయించిన నీరో చక్రవర్తి స్ఫూర్తి అనిపిస్తోందని ఎద్దేవా చేశారు. గుంపు మేస్త్రి అయిన రేవంత్ రెడ్డి, తెలంగాణను ముంచే ముంపు మేస్త్రి కావొద్దని హరీష్ రావు హితవు పలికారు. కాంగ్రెస్ వైఖరి వల్ల ఆంధ్రప్రదేశ్ సుజలం, కర్ణాటక సుఫలం, తెలంగాణ నిష్ఫలంగా మారుతోందని, కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు ఒక్క చుక్క నీటి విషయంలో అన్యాయం జరిగినా కేసీఆర్, బీఆర్ఎస్ ఊరుకునే ప్రసక్తే లేదని తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.

# రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

మొదటిపేజీ తరువాయి

ప్లాట్‌ఫామ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నేడు గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా అమిత్ షా ఈ కీలక ప్రకటన చేశారు.

గుజరాత్‌లోని అన్ని ప్రధాన నగరాల్లో టూ-వీలర్లు, ఆటో-రిక్షాలు, ఫోర్-వీలర్లు అనే మూడు విభాగాల్లోనూ భారత్ ట్యాక్సీ సేవలు అధికారికంగా ప్రారంభమయ్యాయని అమిత్ షా తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా సేవలు అందిస్తున్న ఈ ప్లాట్‌ఫామ్, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయి కార్యకలాపాలు మొదలుపెట్టిందని వివరించారు. ఈ సంస్థ జాతీయ విస్తరణలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు.విస్తరణ ప్రణాళికల గురించి వివరిస్తూ.. రాబోయే నెలల్లో దేశవ్యాప్తంగా భారత్ ట్యాక్సీ వేగంగా కార్యకలాపాలు ప్రారంభిస్తుందని ఆయన అన్నారు. "ఈ వేదిక నుంచి నేను స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. రాబోయే ఏడాదిన్నర నుంచి రెండేళ్లలోపు, మేము 500కు పైగా నగరాలకు చేరుకుంటాం. దేశంలో సేవలు అందని ప్రదేశమంటూ ఉండదు" అని అమిత్ షా నొక్కి చెప్పారు. జులై 31వ తేదీలోగా నాగ్‌పూర్, పుణే, ముంబై, లక్నో, చండీగఢ్, జైపూర్, కోల్‌కతా వంటి ఏడు కీలక నగరాల్లో సేవలు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు.భారత్ ట్యాక్సీ ప్రత్యేకత సహకార నమూనా అని అమిత్ షా తెలిపారు. ఇందులో డ్రైవర్లు కేవలం కాంట్రాక్టర్లుగా కాకుండా సంస్థలో వాటాదారులుగా, సభ్యులుగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. "ఇప్పటికే సుమారు ఏడు లక్షల మంది 'సారథులు' (డ్రైవర్-సభ్యులు) భారత్ ట్యాక్సీ కుటుంబంలో భాగమయ్యారు. ఈ రోజు మీరు కూడా ఈ కుటుంబంలో చేరడం చాలా సంతోషంగా ఉంది" అని గుజరాత్‌లో కొత్తగా చేరిన సభ్యులను ఉద్దేశించి అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'సహకారం ద్వారానే శ్రేయస్సు' అనే మంత్రాన్ని సాకారం చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని అమిత్ షా పేర్కొన్నారు. మొబిలిటీ, రవాణా రంగాల్లో సహకార ఉద్యమాన్ని విస్తరించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. భారత్ ట్యాక్సీలో చేరడం ద్వారా డ్రైవర్లు తమ శ్రేయస్సు, గౌరవం, భద్రతకు మార్గం సుగమం చేసుకున్నారని ఆయన అన్నారు. భవిష్యత్తులో భారత రవాణా రంగంలో భారత్ ట్యాక్సీ ఒక ప్రధాన సహకార సంస్థగా ఎదుగుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# సీషెల్స్‌కు మోడీ

మొదటిపేజీ తరువాయి

. ప్రస్తుతం వయసు రీత్యా కంటిచూపు మందగించడం, వాసన శక్తి తగ్గడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ, అది ఆరోగ్యంగానే ఉంది. ఈ అల్డాబ్రా జాతికి చెందిన భారీ తాబేలు సెషెల్స్‌లో పర్యాటకులకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పర్యావరణ పరిరక్షణకు చిహ్నంగా బొటానికల్ గార్డెన్స్‌లో ఒక మొక్కను నాటారు.

భారత్, సెషెల్స్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. సముద్ర భద్రత, బ్లూ ఎకానమీ, వాతావరణ మార్పుల నిరోధం వంటి కీలక అంశాల్లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. దౌత్యపరమైన పర్యటనలో ఇలాంటి ఆసక్తికరమైన సంఘటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ భేటీకి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# రాష్ట్ర రోడ్లకు ఇక మహర్దశ

## హ్యామ్ రోడ్లకు నేడు సిఎం శంకుస్థాపన

### నల్లగొండ జిల్లా కనగల్‌లో నేడు శ్రీకారం



**నల్లగొండ,జూన్ 27:(ప్రజావినికిడి):**తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రహదారుల రూపురేఖలను మార్చేలా ప్రభుత్వం భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతోంది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) పద్ధతిలో చేపట్టనున్న ఈ ప్రతిష్టాత్మక రోడ్ల పనులకు 28న నల్గొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ మెగా రోడ్డు ప్రాజెక్టు కోసం ప్రభుత్వం సుమారు రూ. 13,006 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. దీని ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రాంతాలను అనుసంధానిస్తూ వేగవంతమైన, సురక్షితమైన , అత్యాధునిక రవాణా సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మెగా ప్రాజెక్టులో భాగంగా మొదటి విడత కింద రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6,092 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న 441 రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య రవాణా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, వాణిజ్య పరంగా కీలకమైన మార్గాలను బలోపేతం చేసేందుకు ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. హ్యామ్ విధానం లో చేపట్టడం వల్ల పనులు అత్యంత నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తవుతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రయాణ సమయాన్ని తగ్గించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ఈ రహదారుల రూపకల్పన జరిగింది. కనగల్‌లో జరిగే ఈ శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రులు, ఉన్నతాధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కానున్నారు. ఈ పనులు పూర్తయితే తెలంగాణలో మౌలిక వసతుల రంగం సరికొత్త మైలురాయిని అధిగమిస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

# ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ కు ప్రతిష్ఠాత్మక ‘అవుట్‌స్టాండింగ్ కంపెనీ’అవార్డు 2026




**హిమాయత్ నగర్ (ప్రజావినికిడి):**
భారత వైద్య సాంకేతిక (మెడ్‌టెక్) రంగానికి చారిత్రాత్మక ఘనతను తీసుకొచ్చేలా ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ కు సర్జికల్ రోబోటిక్స్ టెక్నాలజీ (ఎస్ఆర్టీ) ఇండస్ట్రీ అవార్డ్స్ 2026లో ‘అవుట్‌స్టాండింగ్ కంపెనీ’ అవార్డు లభించింది.ఈ గౌరవాన్ని అందుకున్న మొదటి భారతీయ సంస్థగా ఇది నిలిచింది.ప్రపంచ ప్రఖ్యాత సర్జికల్ రోబోటిక్స్ వైద్య సాంకేతిక సంస్థలైన ఇంట్యూటివ్, మెడ్‌ట్రానిక్, జాన్సన్ అండ్ జాన్సన్ మెడ్‌టెక్, డిస్టల్‌మోషన్, మెరిల్,మైక్రోపోర్ట్, థింక్ సర్జికల్, ఫ్యూటెక్, ప్రెసిషన్ ఐఓ గ్రూప్ వంటి దిగ్గజాల మధ్య నుంచి ఈ సంస్థ ఎంపిక కావడం విశేషం.ఈ అవార్డుతో ప్రపంచ సర్జికల్ రోబోటిక్స్ రంగంలో ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ తన అగ్రస్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది.నాలుగో ఏడాదిలోకి అడుగుపెట్టిన సర్జికల్ రోబోటిక్స్ టెక్నాలజీ (ఎస్ఆర్టీ) ఇండస్ట్రీ అవార్డ్స్ ప్రపంచవ్యాప్తంగా సర్జికల్ రోబోటిక్స్ రంగంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక పురస్కారాల్లో ఒకటిగా గుర్తింపు పొందాయి.ఈ అవార్డులను సర్జికల్ రోబోటిక్స్ టెక్నాలజీ (ఎస్ఆర్టీ)అనే ప్రపంచ ప్రముఖ వార్తా,విశ్లేషణ వేదిక క్యూఎస్ఎక్స్ భాగస్వామ్యంతో నిర్వహిస్తుంది. రోబోటిక్ సహాయక శస్త్రచికిత్స రంగంలో విప్లవాత్మక పురోగతిని సాధించిన సంస్థలు, సాంకేతికతలు, పరిశ్రమ నాయకులను ఈ అవార్డుల ద్వారా సత్కరిస్తారు. వినూత్నత,వైద్య ప్రభావం,సాంకేతిక నాయకత్వం, వాణిజ్య విజయాలను ఆధారంగా చేసుకుని ఈ పురస్కారాలు ప్రదానం చేయబడతాయనీ పేర్కొంది.

ఎస్ఆర్టీ ఇండస్ట్రీ అవార్డ్స్ 2026 విజేతల్లో సర్జికల్ రోబోటిక్స్ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ప్రముఖ సంస్థలు, వ్యక్తులు చోటు దక్కించుకున్నారు. స్టీవ్ బెల్ కు ఇండస్ట్రీ లీడర్‌షిప్ అవార్డు, మైక్రోబాట్ మెడికల్ కు ఇన్నోవేటివ్ స్టార్ట్-అప్ అవార్డు, సెంటాంటేకు దాని సెంటాంటే రోబోటిక్ సిస్టమ్ కు గాను గ్రౌండ్‌బ్రేకింగ్ టెక్నాలజీ అవార్డు, మూన్ సర్జికల్కు మాస్ట్రో ఇన్‌సైట్స్ కోసం సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్ అవార్డు డాక్టర్ బ్రియాన్ కోహెన్ (కోహెన్ ఆర్థోపెడిక్)కు అవుట్‌స్టాండింగ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్ అవార్డు లభించాయి.ఈ ప్రతిష్ఠాత్మక విజేతల మధ్య ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ అత్యున్నతమైన ‘అవుట్‌స్టాండింగ్ కంపెనీ’అవార్డును కైవసం చేసుకుంది.

ఈ సందర్భంగా ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, చైర్మన్,ప్రధాన కార్యనిర్వాహక అధికారి డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, ఎస్ఆర్టీ ఇండస్ట్రీ అవార్డ్స్‌లో ‘అవుట్‌స్టాండింగ్ కంపెనీ’అవార్డు అందుకోవడం ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్‌కే కాకుండా భారతదేశానికీ గర్వకారణం అన్నారు.ప్రపంచ స్థాయి, వినూత్నమైన, అందుబాటులో ఉండే,సరసమైన సర్జికల్ రోబోటిక్ సాంకేతికతను అభివృద్ధి చేయాలనే మా నిబద్ధతకు ఇది నిదర్శనం అన్నారు.

## వెనిజులాకు అత్యవసర సహాయం అందించేందుకు
## అమిస్తాద్ ఆపరేషన్ ను ప్రారంభించిన భారత్..



**హిమాయత్ నగర్ (ప్రజావినికిడి) :** ఉత్తర వెనిజులాను వణికించిన భూకంపం అనంతరం అక్కడి బాధితులకు అత్యవసర సహాయం,వైద్య సేవలు అందించేందుకు భారత్ ఆపరేషన్ అమిస్తాద్ ను ప్రారంభించింది.ఈ మానవతా సహాయ కార్యక్రమంలో భాగంగా,భారత వైమానిక దళానికి చెందిన రెండు సి-17 విమానాలు 41మంది సభ్యులతో కూడిన వైద్య బృందం,ఫీల్డ్ హాస్పిటల్ యూనిట్, మందులు,రెండు భీష్మ క్యూబ్స్, సుమారు 35 టన్నుల సహాయక సామగ్రితో వెనిజులాకు బయలుదేరాయి.రిక్టర్ స్కేలుపై 7.2, 7.5 తీవ్రతతో వరుసగా సంభవించిన రెండు విధ్వంసకర భూకంపాల అనంతరం వెనిజులాలో ఏర్పడిన సంక్షోభ వేళ,ప్రపంచానికి తొలి స్పందనదారుగా భారత్ మరోసారి తన మానవతా బాధ్యతను చాటుకుంది. స్పానిష్ భాషలో ‘అమిస్తాద్’అంటే ‘స్నేహం’అని అర్థం.విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ జూన్ 26న తన ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతాలో స్పందిస్తూ, “ఆపరేషన్ అమిస్తాద్ కొనసాగుతోందనీ పేర్కొన్నారు. వెనిజులాలో భూకంపం అనంతర సహాయక చర్యలకు మద్దతుగా అత్యవసర సహాయ సామగ్రితో భారత వైమానిక దళానికి చెందిన రెండు సి-17 విమానాలు ఈ రోజు బయలుదేరాయి. ఈ సహాయంలో భారత సైన్యానికి చెందిన ఫీల్డ్ హాస్పిటల్ యూనిట్‌తో పాటు 35 టన్నులకు పైగా సహాయక సామగ్రి, మందులు,వైద్య పరికరాలు,రెండు భీష్మ క్యూబ్స్ ఉన్నాయి.ఈ క్లిష్ట సమయంలో వెనిజులా ప్రభుత్వం,అక్కడి ప్రజలకు అండగా నిలవడానికి భారత్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సమర్ధవంతంగా చేరేలా అధికారులు కృషి చేయాలి..



**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక రంగారెడ్డి జిల్లా ప్రత్యేక అధికారి,ఫ్లాగ్‌షిప్ సంక్షేమ అలాగే అభివృద్ధి పథకాల అమలు విభాగం, సీఎస్ఆర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ సవ్యసాచి గోష్ సూచించారు.

శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డితో కలిసి ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, మార్చి 6 నుండి జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 99 రోజుల కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమర్ధవంతంగా అందించడంలో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారం,సేవల అందజేత,మౌలిక సదుపాయాల మెరుగుదల, సంక్షేమ పథకాల అమలులో విశేష ఫలితాలు సాధించాయని పేర్కొన్నారు.99 రోజుల కార్యక్రమంలో సాధించిన విజయాలను కొనసాగిస్తూ, పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి శాఖ పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకొని నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రభుత్వ సేవలు ప్రతి అర్హుడికి సకాలంలో అందేలా అన్ని శాఖలు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు క్షేత్రస్థాయిలో ఎలా జరుగుతోందో పరిశీలించడం, ప్రజల్లో అవగాహన కల్పించడం,వారి సమస్యలను గుర్తించి పరిష్కరించడం లక్ష్యంగానే ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.విద్య, వైద్యం,ఆరోగ్యం, వ్యవసాయం తదితర రంగాల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడం, లబ్ధిదారుల నుంచి వినతులను స్వీకరించి సత్వర చర్యలు తీసుకోవడం, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం అధికారుల ప్రధాన బాధ్యత అని తెలిపారు.

రంగారెడ్డి జిల్లాలో ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విజయవంతంగా అమలు చేసిన జిల్లా కలెక్టర్‌తో పాటు అన్ని శాఖల అధికారులను ప్రత్యేక అధికారి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే పనితీరును కొనసాగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ లబ్ధిదారుని విస్మరించకూడదని సూచించారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్ధవంతంగా వినియోగిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉత్తమ విధానాలను వినూత్న ఆలోచనలతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలుపరచడం ద్వారా రంగారెడ్డి జిల్లా ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. పథకాల అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.జిల్లాలో విద్య, వైద్యం, ఆరోగ్యం,సంక్షేమ రంగాల్లో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ద్వారా సమర్ధవంతమైన కార్యక్రమాలు అమలు చేసినట్లు ప్రశంసించారు. ఆర్థిక వ్యవహారాల విషయంలో పూర్తి అప్రమత్తతతో పథకాలను అమలు చేయాలని అధికారులకు సూచించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్







సి.నారాయణరెడ్డి ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను ప్రత్యేక అధికారికి వివరించారు. అనంతరం జిల్లా శాఖల అధికారులు ఆయా శాఖల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న ప్రత్యేక అధికారికి జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి అనంత్ రెడ్డి, సిపిఓ సౌమ్య, ట్రాఫిక్ డీసీపీ, ఆర్డీఓలు జగదీశ్వర్ రెడ్డి, సరిత,డిపిఓ సురేశ్ మోహన్, డీఆర్డీఏ పిడి శ్రీలత,పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి,సివిల్ సప్లయ్ అధికారులు వనజాత,హరీష్, సంక్షేమ శాఖ అధికారులు కేశురామ్,నవీన్ కుమార్ రెడ్డి, రామేశ్వరి దేవి, థీమ్ నోడల్ అధికారులు,జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలి
## అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

**ఖమ్మం,జూన్ 27 (ప్రజావినికిడి):**



పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృతంగా పర్యటించారు. మండలంలోని దుబ్బతండా, లాల్ సింగ్ తండా, జీళ్లచెరువు గ్రామాల్లోని పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ గ్రామాల్లో రూ.16.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్లు, వంతెనల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. వర్షాకాలంలో తండా వాసులకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోకుండా ఉండేందుకే త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. వానలు పడుతున్నా అభివృద్ధి పనులు కొనసాగుతాయని.. నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, తదితరులు ఉన్నారు.

# 15న ఉద్యోగుల కొత్త ఆరోగ్య పథకం ప్రారంభం

**హైదరాబాద్,జూన్ 27(ప్రజావినికిడి):**
తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన ఉద్యోగుల ఆరోగ్య పథకంపై ఎంప్లాయిస్ హెల్త్‌కేర్ ట్రస్టు సమావేశమైంది. జులై 15న ఉద్యోగుల కొత్త ఆరోగ్య పథకం ప్రారంభించాలని నిర్ణయించింది. వారం రోజుల్లో ఆస్పత్రుల యాజమాన్యాలతో ట్రస్టు సభ్యులు సమావేశం కానున్నారు. అనంతరం నూతన ఈహెచ్ఎస్ నిబంధనలను ట్రస్టు విడుదల చేయనుంది. భార్యాభర్తల్లో ఎవరైనా ఒకరి నుంచి మాత్రమే చందా తీసుకోవాలని ట్రస్టు నిర్ణయించింది. ప్యాకేజీ రేట్లు, ఆస్పత్రుల జాబితాను వచ్చే సమావేశంలో ఖరారు చేయాలని నిర్ణయించారు.

---------

# స్కూల్ బస్సు కింద పడి బాలుడు మృతి

**భువనగిరి,జూన్ 27 (ప్రజావినికిడి):**
యాదాద్రి జిల్లా భువనగిరి మండలం వడపర్తిలో విషాదం చోటు చేసుకుంది. స్కూల్ బస్సు కింద పడి రెండున్నరేళ్ల బాలుడు మృతి చెందాడు. పెద్ద కుమారుడిని దింపేందుకు తల్లి స్కూల్ బస్సు దగ్గరికి వెళ్లింది. అన్న కోసం ఆమె వెనకే బాలుడు కూడా వెళ్లాడు. డ్రైవర్ గమనించకుండా బస్సును ముందుకు తీసేయడంతో టైరు కింద పడి బాలుడు మృతి చెందాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎసిబికి చిక్కిన పంచాయితీ కార్యదర్శి
## లంచం తీసుకుంటుండగా పట్టివేత

**ఖమ్మం,జూన్ 27 (ప్రజావినికిడి):**




ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం బాణాపురం పంచాయతీ కార్యదర్శి తమ్మిశెట్టి సురేశ్‌ను శనివారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ రమేష్ కథనం మేరకు.. ముదిగొండ మండలం బాణాపురానికి చెందిన ఓ రైతు తన తండ్రి ఇచ్చిన ఐదు గుంటల స్థలంలో రేకుల గది నిర్మాణానికి, ఇంటి నంబర్ కోసం గత నెల 19న దరఖాస్తు చేసుకున్నాడు. ఇంటి నిర్మాణం అనుమతి, ఇంటి నంబర్ కేటాయించటానికి పంచాయతీ కార్యదర్శి సురేష్.. బాధితుడ్ని రూ .40వేలు లంచం డిమాండ్ చేశారు. అంత నగదు ఇచ్చుకోలేనని రూ .25 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అనంతరం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం ముదిగొండలోని రైతు వేదిక వద్ద బాధితుడి వద్ద నుంచి రూ.25 వేలు లంచం తీసుకుంటుండగా సురేశ్‌ను రెడ్ హ్యాండ్‌డెగా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపారు. అనంతరం బాణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయానికి తీసుకొచ్చి విచారణ చేపట్టారు. అక్కడ ఉన్న పలు రికార్డులను తనిఖీ చేశామన్నారు.

# హైదరాబాద్‌లో తిష్ట వేసిన రోహింగ్యాలు
## వీరిందరిని గుర్తించి పంపాల్సిందే: కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జూన్ 27(ప్రజావినికిడి):**
హైదరాబాద్ నగరంలో ఎంతో మంది రోహింగ్యాలు అక్రమంగా నివాసం ఉన్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చినవారికి ఇక్కడ ఓట్లు, రేషన్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు ఉన్నాయని ఆక్షేపించారు. వీరందరనిని గుర్తించి వెనక్కి పంపాల్సి ఉందన్నారు. రామ్‌కోఠిలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను పరిశీలించిన కేంద్ర మంత్రి.. చిన్నారులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. తర్వాత ఖైరతాబాద్ మున్సిపల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కిషన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం భాజపా కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. పాతబస్తీలో బీఎల్‌వోలను మజ్లిస్ నేతలు బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. ‘సర్’పై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు.



ఎవరెన్ని కుట్రలకు పాల్పడినా సమగ్ర ఓటరు జాబితా సవరణను అడ్డుకోలేరని కిషన్‌రెడ్డి తేల్చి చెప్పారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# పారంపర వైద్యులు పర్యావరణ పరిరక్షణలో నిశ్శబ్ద యోధులు

## ఔషధ మొక్కల పరిరక్షణ ద్వారా జీవవైవిధ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడే ఒక ఆచరణీయ ప్రాజెక్టు ప్రతిపాదన

**హైదరాబాద్,(ప్రజావినికిడి)**
వర్షాకాలం ఆరంభమైన ప్రతిసారీ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ,మొక్కల పెంపకం, జీవవైవిధ్య సంరక్షణ లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇది అభినందనీయమైన చొరవ.అయితే ఈ ప్రయత్నాలు సంపూర్ణ ఫలితాన్ని ఇవ్వాలంటే, పర్యావరణ పరిరక్షణకు పరోక్షంగా అత్యంత సహజంగా దోహదపడే ఒక సమూహాన్ని- పారంపర వైద్యులను, అనువంశిక వైద్యులను–ఈ ప్రక్రియలో నేరుగా భాగస్వాములుగా చేయాల్సిన అవసరం ఉంది. ఔషధ మొక్కలతో జీవనం సాగించే ఈ వైద్యుల సంఘాల ప్రతినిధులతో ప్రభుత్వం చర్చలు జరిపి,పర్యావరణ పరిరక్షణకు కొత్త ప్రాంతాలను,కొత్త ఆలోచనలను,కొత్త మార్గాలను అన్వేషించడంలో వెనుకడుగు వేయకుండా ముందుకు సాగాలి.





**పారంపర వైద్యులకే ఎందుకు ప్రాధాన్యత?**
పారంపర వైద్యులందరినీ పర్యావరణ పరిరక్షణలో భాగం చేస్తే,వారు తాము వాడే ఔషధ మొక్కలను తప్పనిసరిగా తమ ఆవరణలో లేదా తమ ప్రాంతంలో పెంచుతారు. ఎందుకంటే ఆ మొక్కలు వారికి నిత్యావసరం– కాబట్టి వాటిపై వారు సహజంగానే అదనపు శ్రద్ధ చూపుతారు.ఈ క్రమంలో ఆయుర్వేద ఔషధ సంపద పరిరక్షణ జరుగుతుంది, దాని ద్వారా పర్యావరణ పరిరక్షణ కూడా దానంతట అదే సాగుతుంది.మరో ముఖ్యమైన అంశం–ఔషధ మొక్కలు సాధారణంగా చీడపీడలను ఆశించవు, తక్కువ సంరక్షణతోనే బాగా పెరుగుతాయి, పరిసరాలకు మేలు చేస్తాయి, జీవవైవిధ్యాన్ని కూడా కాపాడతాయి. అందుకే ఈ విషయాన్ని ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేసి, పర్యావరణ పరిరక్షణలో కీలక బాధ్యత వహించగల పారంపర వైద్యుల సంఘాలకు వైద్య వ్యవస్థలో సముచిత ప్రాధాన్యతనివ్వాలిపారంపర వైద్యులలో చాలామంది రైతులు కూడా ఉన్నారు.వారికి ఔషధ మొక్కల సాగుపై పూర్తి రాయితీలు, సహకారం అందించి ప్రోత్సహిస్తే,వారు నిశ్చయంగా ముందుకు వస్తారు.వీరు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటారు కాబట్టి, వారికి ఏ వైద్యశాస్త్రానికి సంబంధించిన మొక్కలైనా అందిస్తే,వాటిని కంటిపాపలుగా పెంచుతారు.ఇది ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేసే అత్యంత ఆచరణాత్మక మార్గం.

**ప్రతి వైద్యునికి అందించవలసిన మొక్కలు**
కనీసం ప్రతి పారంపర వైద్యునికి 10–12 అడుగుల ఎత్తు ఉన్న ఔషధ వృక్షాలను ప్రభుత్వం అందించాలి.ఇవి ప్రభుత్వ నర్సరీలలో, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ నర్సరీలలో,ఫారెస్ట్ నర్సరీలలో ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి– వాస్తవానికి చాలా నర్సరీలలో ఇవి నిరుపయోగంగానే మిగిలిపోతున్నాయి.వీటిలో కొన్ని:
అర్జున, అడ్డసరం,వేగిస, రేల,శ్రీగంధం, కొడిశపాల, పారిజాతం, వావిలి,అవిశ, మారేడు,నేరేడు, శిరీష ఇంకా అంతరించే దశలో ఉన్న అనేక మొక్కలు కూడా అందించొచ్చు
వీటితో పాటు కలబంద,తులసి, రణపాల, కేశవర్ధిని , భ్రుంగారాజ, అశ్వగంధ, సర్పగంద, సరస్వతీ,శంఖ పుష్పి వంటి చిన్న ఔషధ మొక్కలు కూడా ఇప్పటికే నర్సరీలలో పుష్కలంగా ఉన్నాయి.ఇవి నగరాలలో కుండీలలో పెంచుకోవడానికి అనువైనవి–వీటి ద్వారా నగర పర్యావరణం, ప్రజారోగ్యం, ఆక్సిజన్ లభ్యత మెరుగుపడతాయితమ పనికి అవసరమైన ఔషధ మొక్కలు పరిసరాల్లో ఉంటే, వైద్యులు వద్దన్నా వాటిని పెంచుతారు, ఇతరులను పెంచేలా ప్రోత్సహిస్తారు.

**ఔషధ వనాలు, ఆలయ మూలికలు**
పారంపర వైద్యులు తమ ఊర్లలో ఔషధ వనాలను అభివృద్ధి చేయగల సామర్థ్యం కలిగినవారు.ప్రతి ఆలయంలో పవిత్రంగా భావించే రావి,మర్రి,మేడి, మారేడు,జువ్వి వంటి ఎన్నో ఎంతో ప్రాముఖ్యత కలిగిన మూలికా వృక్షాలను కూడా వీరు పెంచుతుంటారు. ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున వృధాగా ఉన్నాయి–ఔషధ వనాల పెంపకానికి ఇవి అనువుగా ఉన్నాయి.వీటిని వైద్య సంఘాలకు, వైద్య ప్రతినిధులకు చూపిస్తే,వారు అక్కడ వనాలు పెంచేందుకు, అడవులలో విత్తన బంతులు, మొక్కలు నాటేందుకు ముందుకు వస్తారు.ఇది తప్పక విజయవంతమవుతుంది.

**అసలు సమస్య- కమ్యూనికేషన్ గ్యాప్**
ఇక్కడ నెలకొన్న అతిపెద్ద సమస్య ఒక్కటే– కమ్యూనికేషన్ గ్యాప్.పారంపర వైద్యులను ఎలా సంప్రదించాలో, ఎలా డాక్యుమెంటేషన్ చేయాలో,ఎలా అప్రోచ్ అవ్వాలో, వారిని ప్రభుత్వం ముందుకు ఎలా తీసుకురావాలో స్పష్టత లేదు. ఫలితంగా, గతంలో ఎన్నిసార్లు కోరినా,ఔషధ మొక్కలు అందించే సంస్థలు పెద్ద ఎత్తున ముందుకు రాలేదు.ఈ గ్యాప్‌ను తొలగించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి,ఆయా సంస్థలకు పూర్తి సహకారం అందించాలి.

**ప్రతిపాదన- పైలట్ ప్రాజెక్టు**
వర్షాకాలం ఆరంభమవుతున్న ఈ తరుణంలోనే ఈ కార్యక్రమాన్ని ఒక పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలని మేము కోరుతున్నాం.దీని కింద:
– సంబంధిత జిల్లా కలెక్టర్లు, అధికారులు మండల స్థాయిలో ప్రతిచోట ఉన్న పారంపర వైద్యులను, పర్యావరణంపై పనిచేసే వారిని, ఔషధ మొక్కలతో చికిత్స చేసే ప్రకృతి వైద్యులను అంటే ఏ వైద్య శాస్త్రానికి చెందిన ప్లాంట్–బేస్డ్ చికిత్సకులైనా– గుర్తించి జాబితా చేయాలి.
– ప్రభుత్వ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, ఫారెస్ట్ నర్సరీలలో అందుబాటులో ఉన్న ఔషధ మొక్కలను ఈ వైద్యులకు రాయితీపై లేదా ఉచితంగా అందించాలి.
– ఔషధ మొక్కల సాగు చేసే రైతు–వైద్యులకు పూర్తి రాయితీలు, సాంకేతిక సహకారం కల్పించాలి.
– ఔషధ వనాల పెంపకానికి వృధాగా ఉన్న ప్రభుత్వ భూములను వైద్య సంఘాలకు అందుబాటులోకి తేవాలి.
పారంపర వైద్యులను సంప్రదించడం, డాక్యుమెంటేషన్ చేయడం వంటి ప్రక్రియలకు స్పష్టమైన మార్గదర్శకాలు, ఒక నోడల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

**మహా సంఘం వాగ్దానం**
ఈ దిశగా 'ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం' ముందుండి పనిచేస్తుంది. పర్యావరణ పరిరక్షణకు పని చేసే ప్రతి సంస్థతో కూడా సమన్వయంతో పని చేయడానికి సిద్ధంగా ఉంది. ప్రభుత్వం పిలుపు ఇస్తే, ప్రతి జిల్లాలోని పరంపర వైద్యులను మేల్కొలిపి,ఔషధ మొక్కలను అందించడంలో మా వంతు ప్రయత్నాలు చేస్తాం.ఈ విషయమై ప్రభుత్వానికి నేరుగా మా సంఘం తరపున ఒక బహిరంగ లేఖను అందజేస్తున్నాం.

**ముగింపు**
వర్షాకాలంలోనే ఈ కార్యక్రమం మొదలవ్వాల్సిన అవసరం ఉంది కాబట్టి, అధికారులు తక్షణమే,పూర్తి సహకారంతో ఈ దిశగా అడుగులు వేయాలని మేము కోరుకుంటున్నాం. పారంపర వైద్యులను పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములుగా చేయడం అనేది వ్యయప్రయాసలు లేకుండా, సహజంగా, శాశ్వతంగా ఫలితాలనిచ్చే ఒక ఆచరణాత్మక మార్గం.

**సింహాచలం లక్ష్మణస్వామి**
**వ్యవస్థాపక అధ్యక్షులు**
**ఆయుర్వేద పరంపర మూలికా**
**వైద్య మహా సంఘం (Rg. No.979/2025 )**
**నారపపల్లి, హైదరాబాద్**
**సెల్ 9908289830**
**Mail info.apmvms@gmail.com**

## నగరంలో వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

**హైదరాబాద్,జూన్ 27(ప్రజావినికిడి):**
హైదరాబాద్ నగరంలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా.. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. శనివారం ఉదయం రాయదుర్గం బయోడైవర్సిటీ పార్కు చౌరస్తా సమీపంలో బైక్‌ను కారు ఢీకొంది. ఈ ఘటనలో బోరబండకు చెందిన ద్విచక్ర వాహనదారుడు నరేశ్(33) మృతి చెందగా.. మరో యువతికి గాయాలయ్యాయి. మరోవైపు ఖాజాగూడ చెరువు రోడ్డులోని ఓ ఇంజినీరింగ్ కళాశాల వద్ద శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అభి ఆనంద్‌సింగ్(27) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు.

## భద్రతపై ఆర్ఎస్‌కు ఆందోళన అవసరం లేదు

### సిఎం స్వయంగా తన కాన్వాయ్‌లో భద్రతను కుదించారు

### విప్ అద్దంకి దయాకర్ వెల్లడి

**హైదరాబాద్,జూన్ 27(ప్రజావినికిడి):**



ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు భద్రతపై అనుమానాలు అవసరం లేదని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన వ్యక్తిగత భద్రత విషయంలో అనవసర అనుమానాలు వ్యక్తం చేయాల్సిన అవసరం లేదన్నారు. ఆయన భద్రతకు సంబంధించి అవసరమైన నిర్ణయాలు పోలీసు శాఖ తీసుకుంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన భద్రతను తగ్గించుకున్నారని దయాకర్ తెలిపారు. సీఎం కాన్వాయ్‌లో గతంలో ఉండే జామర్, అంబులెన్స్ వంటి వాహనాలు ప్రస్తుతం లేవని, మొత్తం మూడు వాహనాలతోనే ముఖ్యమంత్రి ప్రయాణిస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా, సీఎం ప్రయాణాలకు ప్రత్యేక ట్రాఫిక్ క్లియరెన్స్ కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ముప్పు లేదని కేంద్ర ప్రభుత్వమే ప్రకటిస్తోందని దయాకర్ గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ ప్రయోజనాల కోసం వ్యక్తిగత భద్రత అంశాన్ని ప్రస్తావిస్తున్నారని విమర్శించారు. ఒకవేళ తనకు అదనపు భద్రత అవసరమని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భావిస్తే, సంబంధిత పోలీసు శాఖకు అధికారికంగా విజ్ఞప్తి చేసుకోవచ్చని దయాకర్ సూచించారు. భద్రత కల్పించాల్సిన అవసరం ఉందా లేదా అనే అంశాన్ని పూర్తిగా భద్రతా సంస్థలే అంచనా వేసి నిర్ణయం తీసుకుంటాయని ఆయన స్పష్టం చేశారు.

## ముంబైలో భారీ ఉగ్రకుట్ర భగ్నం

### విషపు గుళికల పంపిణీని భగ్నం చేసిన పోలీసులు

**ముంబై,జూన్ 27 (ప్రజావినికిడి):):**ముంబై పోలీసులు తాజాగా భారీ కుట్రను భగ్నం చేశారు. మొహర్రం ఊరేగింపు సందర్భంగా ప్రజలకు ఎలుకల మందు నింపిన విషపు గుళికలు పంపిణీ చేసేందుకు ప్రయత్నించిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 14,900 విషపు గుళికలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని ఫయాజ్ ప్రేమ్‌జీగా గుర్తించారు. అతడు పుణెలోని విమాన్ నగర్ ప్రాంతంలో ఉంటున్నాడని చెప్పారు. పెయింట్ షాపు నిర్వహిస్తాడని తెలిపారు. నిందితుడు కొన్ని రోజులుగా ముంబైలోని డోంగ్రీ ప్రాంతంలోని ఒక డార్మిటరీలో ఉంటున్నట్టు పోలీసులు గుర్తించారు. జేజే, బైకుల్లా ప్రాంతాల మీదుగా మొహర్రం ఊరేగింపు వెళుతున్న సమయంలో నిందితుడు అక్కడున్న వారికి
విషపు గుళికలను పంచే ప్రయత్నం చేసే సమయంలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 30 వేల గుళికలను రెడీ చేసేందుకు ఫయాజ్ ప్రయత్నించినట్టు పోలీసులు గుర్తించారు. 2019–25 మధ్య కాలంలో అతడు పలుమార్లు ఇరాన్, ఇరాక్‌లను సందర్శించినట్టు కూడా పోలీసుల దర్యాప్తులో బయటపడింది. గతేడాదే అతడు ఏకంగా 19 సార్లు ఇరాన్, ఇరాక్‌లకు వెళ్లివచ్చాడు. ఈ పర్యటనల వెనక అతడి ఉద్దేశం ఏమిటో, దీని వెనుక మరేదైనా పెద్ద నెట్‌వర్క్ ఉండవచ్చనే అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. ఫయాజ్ సోదరి ప్రస్తుతం ఇరాన్‌లో ఫిజియోథెరపిస్టుగా పనిచేస్తోంది. అతడి తల్లి కూడా ఇరాన్‌లోనే ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఫయాజ్ డైవర్సీ అని కూడా చెప్పారు. అతడి మొబైల్ ఫోన్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలపై వారు దృష్టిసారించారు.

# గంజాయి స్మగ్లింగ్ ముఠా పట్టివేత

### శంషాబాద్‌లో భారీ ఆపరేషన్

### ఎస్కార్ట్ వాహనంతో పాటు మరి కొన్ని వాహనాలతో కాన్వాయ్

### 110 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

**హైదరాబాద్,జూన్ 27(ప్రజావినికిడి):**
హైదరాబాద్ నగర శివార్లలో అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ఒక ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. శంషాబాద్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ , ఆదిబట్ల పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈ భారీ ఆపరేషన్‌లో సుమారు 110 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు శంషాబాద్ డీసీపీ రాజేష్ మీడియాకు వెల్లడించారు. సీజ్ చేసిన గంజాయి విలువ మార్కెట్లో రూ. 56 లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ స్మగ్లింగ్ రాకెట్‌కు సంబంధించి నలుగురు అంతర్రాష్ట్ర గంజాయి పెడ్లర్లను అరెస్ట్ చేయడంతో పాటు, రవాణాకు ఉపయోగించిన 2 కార్లు , 4 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ముఠా ఒడిశా రాష్ట్రం నుండి మహారాష్ట్రకు హైదరాబాద్ మీదుగా గంజాయిని



అక్రమంగా తరలిస్తోంది. ఇందుకోసం టాటా హారియర్, మారుతి ఎర్టిగా వంటి లగ్జరీ వాహనాలను వినియోగించారు. పోలీసులకు దొరకకుండా ఉండేందుకు వీరు ఎంతో పకడ్బందీగా ప్లాన్ చేశారు. ఇందులో ఒక వాహనాన్ని 'పైలట్' వాహనంగా ముందు పంపిస్తూ.. మార్గమధ్యంలో ఎక్కడైనా పోలీస్ చెక్‌పోస్టులు, తనిఖీలు ఉన్నాయా అనే సమాచారాన్ని వెనుక గంజాయితో వస్తున్న వాహనానికి అందిస్తూ ఎస్కార్ట్‌గా వ్యవహరించేవారు. టోల్ గేట్లలో పోలీసుల నిఘాకు చిక్కకుండా ఉండేందుకు స్మగ్లర్లు చాకచక్యంగా వాహనాలకు నకిలీ మహారాష్ట్ర నెంబర్ ప్లేట్లను ఉపయోగించారు. అంతేకాకుండా, సాధారణ ఫోన్ కాల్స్ చేస్తే పోలీసులు ట్యాప్ చేస్తారనే భయంతో, ఒకరికొకరు సమాచారం ఇచ్చుకోవడానికి కేవలం ఇంటర్నెట్ కాలింగ్ (యాప్స్) మాత్రమే వాడుతూ నిఘా తప్పించుకునే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ, పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన టాస్క్ ఫోర్స్ పోలీసులు బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్ గేట్ సమీపంలో ఈ రెండు వాహనాలను అడ్డుకుని గంజాయిని పట్టుకున్నారు.
స్మగ్లర్లు ఒడిశాలోని బెర్హంపూర్‌కు చెందిన సరఫరాదారు ప్రభిత్ర ప్రధాన్ నుండి కేవలం రూ. 4 వేలకే కిలో గంజాయిని కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఆ గంజాయిని మహారాష్ట్రకు తరలించి అక్కడ వినియోగదారులకు కిలో రూ. 20 వేల నుండి రూ. 30 వేల వరకు విక్రయిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. కాగా, ఈ ముఠాలో కీలకమైన ప్రధాన సూత్రధారి ప్రణవ్ సింగ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టామని డీసీపీ తెలిపారు. ఈ వ్యవహారంపై ఆదిబట్ల పోలీసులు కేసు నమోదు చేసి, దీని వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో ముమ్మర దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# 14 నైబర్‌హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా

### ఈ- ఆటోలను ప్రారంభించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,జూన్27(ప్రజావినికిడి):**
దివ్యాంగుల కోసం రాష్ట్రంలోని 14 నైబర్‌హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఈ–ఆటోల పంపిణీని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగుల రవాణా సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ–ఆటోలను పంపిణీ చేయడం శుభపరిణామమని మంత్రి సీతక్క అన్నారు. దివ్యాంగులు జీవితాన్ని సవాల్‌గా స్వీకరిస్తే అసాధారణ విజయాలను సాధించగలరని ఆమె పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, వారి అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. 'వైకల్యం అనేది కేవలం శారీరక లోపమే. మానవత్వంలేని వారే అసలైన దివ్యాంగులు. ఇతరులను అవమానించే అహంకారం కూడా ఒక రకమైన వైకల్యమే. పుట్టుకతో వచ్చిన లోపాలను తల్లిదండ్రుల ప్రోత్సాహం, సరైన శిక్షణ, సమాజం సహకారంతో



అధిగమించవచ్చు. చూపు, వినికిడి లేకపోయినా హెలెన్ కెల్లర్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచారు' అని అన్నారు.'దివ్యాంగులను చీదరించకుండా వారికి అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తారు. బ్రెయిలీ వంటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అనేక మంది దివ్యాంగులు తమ లక్ష్యాలను చేరుకుంటున్నారు. తల్లిదండ్రులపై ఉన్న ఆర్థిక, రవాణా భారాన్ని తగ్గించడానికే ఈ–ఆటోల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాం' అని సీతక్క చెప్పారు. ఈ సందర్భంగా ఐఓసీఎల్‌కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్మార్ట్ కిచెన్స్ పేరుతో రోడ్డున పడేసే కుట్ర




**అమరావతి,జూన్ 27(ప్రజావినికిడి):** గవర్నమెంటు స్కూళ్లలో మధ్యాహ్న భోజనం వండుతున్న దాదాపు 85 వేల మంది అక్కచెల్లెమ్మల జీవితాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. దాదాపు 20 ఏళ్లకు పైబడి పనిచేస్తున్నవారు, వీరిలో చాలామంది ఉన్నారని... ఇప్పుడు, స్మార్ట్ కిచెన్స్ పేరుతో తన పార్టీవారి పొట్టలు నింపుతూ, అక్కచెల్లెమ్మలను మాత్రం రోడ్డున పడేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగా ఇప్పుడు వారికి ఇవ్వాల్సిన జీతాలు గత రెండు నెలలుగా బకాయిపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.వేయి ఉండే జీతాన్ని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 3 వేల వరకు పెంచామని జగన్ తెలిపారు. ఎన్నికల తర్వాత అధికారంలోకి వస్తే మరింత మేలు చేస్తామని చెప్పిన చంద్రబాబు... ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ పేరుతో వారిని తొలగించి వారి జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నారని విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికుల తరఫున పోరాడుతామని, వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే బకాయిపెట్టిన వారి జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ఇచ్చిన మాట మేరకు వారి జీతాలను కూడా పెంచాలని అన్నారు.

# రైతులు త్యాగం మరువలేనిది



## వెలిగొండ నిర్వాసిత రైతులతో సీఎం చంద్రబాబు భేటీ



**నాలుగు జిల్లాల తలరాత మార్చే వెలిగొండ**

**భూములు ఇచ్చిన రైతులు త్యాగం మరువలేనిది**

**తొలివిడతలో నిర్వాసితులకు 300 కోట్ల పరిహారం**

**కృష్ణాజలాలు వస్తాయని ఎవ్వరూ ఊహించలేదు**

**గత ప్రభుత్వ పూర్తిచేయకుండానే ప్రారంభోత్సవం**

**వెలిగొండ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు**

**మార్కాపురం,జూన్ 27: (ప్రజావినికిడి):**నాలుగు జిల్లాల తలరాతలు మార్చే ప్రాజెక్టు వెలిగొండ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు వృథా కావని చంద్రబాబు అన్నారు. మార్కాపురం జిల్లా పర్యటనలో భాగంగా వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించిన అనంతరం నిర్వాసితులు, లబ్ధిదారులతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. శనివారం దోర్నాల మండలం గంటావానిపల్లిలో వెలిగొండ ప్రాజెక్ట్ నిర్వాసితులు, రైతులతో సీఎం సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. నీళ్లు లేక చాలా మంది ఫ్లోరైడ్ వాటర్ తాగుతున్నారని.. కృష్ణా నదీ జలాలు ఈ ప్రాంతానికి వస్తాయని ఎవరూ ఆలోచన చేసి ఉండరని తెలిపారు. రాయలసీమ, మార్కాపురం ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకురావాలని ఎన్టీఆర్ ఆలోచన చేశారని గుర్తుచేశారు. 1996 మార్చి 26న వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించామని.. రూ.900 కోట్లు పునరావాసం కోసం కేటాయించామని అన్నారు. రూ.300 కోట్లు మొదటి విడతలో నిర్వాసితులకు ఇస్తున్నామని చెప్పారు. ఏపీలో చాలా ఇబ్బందులు ఉన్నాయని సీఎం అన్నారు.వెలిగొండ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చు. సుంకేశుల గ్యాప్ పనులను 1998లోనే ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కూడా మాలాగే చేసుంటే పరిస్థితి మరోలా ఉండేది. మార్కాపురం జిల్లాలో పండ్ల తోటలు బాగా రావాలన్నారు. భూములు ఇచ్చిన రైతుల త్యాగం గొప్పది. మీరు ఇచ్చిన భూముల వల్ల నాలుగైదు జిల్లాలు బాగుపడతాయి. వెలిగొండ నీళ్లు వచ్చాక చుట్టుపక్కల భూముల విలువ పెరుగుతుంది. మాది ప్రజా ప్రభుత్వం.. అందరికీ లబ్ది చేకూరుస్తాం. కరవు జిల్లా పరిస్థితులు తెలిసిన కలెక్టర్‌ను నియమించామని సీఎం తెలిపారు.మోసాలు చేయడంలో గొడ్డలి పార్టీ నేతలు దిట్ట. వైకాపా నేతలు కళ్లు ఆర్పకుండానే అబద్దాలు చెబుతున్నారు. ఆ పార్టీ నేతలు ఇప్పుడు వితండవాదం చేస్తున్నారు. వెలిగొండ పేరుతో వైకాపా ప్రభుత్వం అనేక మోసాలు చేసింది. టన్నెల్-2లో బోరు ఇరుక్కు పోయినా ప్రాజెక్టును ప్రారంభించేశారని మండిపడ్డారు. నక్సలిజంపై పోరాటం చేశానని.. క్లైమోర్ బాంబులు పెడితే వేంకటేశ్వరస్వామి తనను కాపాడారన్నారు. గత పాలకులు రూ.10 లక్షల కోట్లు అప్పులు పెట్టిపోయారని విమర్శించారు. 3,351 వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు రూ.300 కోట్లు జమ చేశామన్నారు. నిర్వాసితుల త్యాగం వృథా కాదని.. అందరికంటే మెరుగైన జీవితం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. వెలిగొండ ప్రాజెక్టుపై ఈ టర్మ్‌లో రూ.3,900 కోట్ల వ్యయం అవుతోందన్నారు. 2027 నాటికి మిగిలిన పనులన్నీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఫేజ్-1, ఫేజ్-2 పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇడుపూరు, గోగులదిన్నె, తోకపల్లి తదితర పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు పూర్తి చేశామన్నారు. మార్కాపురానికి ప్రత్యేక జిల్లా ఇచ్చామని.. కలెక్టరేట్ కూడా పునరావాస కాలనీ పక్కనే వస్తుందని తెలిపారు.

# సంక్షేమంతో పాటు...అభివృద్ధి ముఖ్యమే




**కేవలం సంక్షేమంతో అభివృద్ధిని సాధించలేం**

**రోడ్లు, ఆస్పత్రులు, స్కూళ్లను అభివృద్ధి చేయాలి**

**కులాల పేరుతో హాస్టళ్ల ఏర్పాటు సరికాదు**

**కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇదే చేస్తున్నాం**

**కేవలం బటన్ నొక్కితే వైకాపా గతేమయ్యిందో చూశాం**

**అభివృద్ధిపై గ్రామస్థాయిలో జనసేన ఆధ్వర్యంలో చర్చ సాగాలి**

**వైకాపా కులరాజకీయాలతో భ్రష్టు పట్టించే యత్నం**

**11 సీట్లు వచ్చినా తిట్ల దండకం ఆపని వైకాపా నేతలు**

**అమరావతి,జూన్ 27(ప్రజావినికిడి):** ఒక్క సంక్షేమ పథకాలే కాదు..అభివృద్ధి కూడా ముఖ్యమన్నది జనసేన విదానమని ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల విషయంలో జనసేన పార్టీకి ఎలాంటి వ్యతిరేకత లేదని అన్నారు. నిజంగా నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రభుత్వ సహాయం, ఉచిత పథకాలు అవసరమేనని ఆయన పేర్కొన్నారు. అయితే సంక్షేమం పేరుతో మాత్రమే ప్రభుత్వాన్ని నడపడం సాధ్యం కాదని, ప్రజలు అభివృద్ధిని కూడా కోరుకుంటారని వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనసేన నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ కార్యాచరణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్ల అభివృద్ధి కూడా చాలా ముఖ్యమని అన్నారు. దీనిపై గ్రామస్థాయిలోనే చర్చ సాగాలని పార్టీ నేతలకు పవన్ సూచించారు. కేవలం బటన్ నొక్కి నగదు బదిలీలు చేస్తే ప్రజలు ఎప్పటికీ ఓట్లు వేస్తారనే భావన సరికాదని అన్నారు... అలాంటి రాజకీయాలకు నిలువెత్తు ఉదాహరణ గత ప్రభుత్వం అని, సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కూడా సమానంగా ఉండాలని ఆయన చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, రోడ్ల నిర్మాణం వంటి అంశాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని పవన్ విమర్శించారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎంతసేపు బటన్ నొక్కి డబ్బులు పంపించామని చెప్పడం కంటే, ప్రజలు ప్రయాణించే రోడ్లు ఎవరు వేశారు? దశాబ్దాలుగా నిర్మించని రహదారులు ఇప్పుడు ఎలా నిర్మితమయ్యాయి? అనే విషయాలను కూడా చూడాలని పవన్ కల్యాణ్ అన్నారు.. ప్రజలకు సంక్షేమం ఎంత అవసరమో, నాణ్యమైన రహదారులు, ఆసుపత్రులు, ఇతర మౌలిక వసతులు కూడా అంతే అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు తమ బాధ్యతగా అభివృద్ధిపై దృష్టి పెట్టకపోతే, ఎన్ని ఉచిత పథకాలు అమలు చేసినా ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందరని పేర్కొన్నారు. వైకాపా నేతలు ఎప్పుడూ విధానాలపై మాట్లాడరని.. తిట్ల దండకం అందుకుంటారని జనసేన అధినేత, అన్నారు. గతంలో కాకినాడకు చెందిన వైకాపా నేత ఎంత దారుణంగా దూషించారో అంతా చూశారన్నారు. 11 సీట్లు వచ్చిన తర్వాత కూడా వైకాపా నేతలు ఏమాత్రం తగ్గకుండా మాట్లాడుతున్నారని అన్నారు. జనసేన నేత పంతం నానాజీ మాట్లాడిన మాటలు తాను విన్నానన్న పవన్.. అలాంటి వాటిని ప్రోత్సహించ నని చెప్పారు. కుల రాజకీయాలను ఎప్పటికీ ప్రోత్సహించనని, దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీల పేరిట వేర్వేరు హాస్టళ్లు ఉండకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. పిల్లలందరికీ ఒకటే హాస్టల్ ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. కులాలతో రాజకీయాలు చేయను, చేయబోనని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పనిచేసిన వారి వివరాలు ఎప్పటికప్పుడు సేకరిస్తా. సమాచారాన్ని పారదర్శకంగా సేకరించడమే కమిటీల బాధ్యత. కమిటీల ఎంపికపై కొందరు విమర్శలు చేస్తున్నారు.. అది సరికాదు. ఎన్ని ఏళ్లుగా కష్టపడుతున్నారనే దాన్ని బేరీజు వేసుకున్నాం. కమిటలో ఉన్న వారికి విధివిధానాలు అందిస్తాం. సేకరించిన సమాచారాన్ని నా దృష్టికి తేవాలి. ఎన్నో ఏళు ్లగా కష్టపడుతున్న వారిని గుర్తించాలని పవన్ సూచించారు. గాదె సాయికృష్ణ వివాదంపై పవన్ కల్యాణ్ స్పందించారు. కృష్ణలంకలో ఒక గొడవ జరిగితే క్రిమినల్‌కు కులాన్ని ఎలా అంటగడుతున్నారని ప్రశ్నించారు. తప్పు ఎవరు చేసినా.. ఏ కులం వారు చేసినా.. తప్పే కదా అని నిలదీశారు. కాపు అయితే ఒప్పు.. ఇంకొకరు అయితే తప్పు అవుతుందా అని ప్రశ్నించారు. తనకు పేపర్లు, ఛానళ్లు లేవని.. జనసైనికులే తన మీడియా అని వ్యాఖ్యానించారు. ఇలాంటి అంశాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అన్నివర్గాలను సమానంగా చూడటమే సామాజిక న్యాయమని తెలిపారు. కుల రాజకీయం పొలిటికల్ విక్టరీ అవుతుందేమో గానీ.. సామాజిక విక్టరీ కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అధికారం ఎప్పుడూ జగన్ అండ్ కో చేతిలోనే ఉండాలా అని ప్రశ్నించారు. వైసీపీ వాళ్లను చూడాలి.. ప్రతి అంశంలోనూ కులాన్ని, మతాన్ని కూడా వాడతారని ఎద్దేవా చేశారు.

# ప్రపంచాన్ని ఆకర్శిస్తున్న తెలంగాణ రైజింగ్

## నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు

### ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,జూన్ 27(ప్రజావినికిడి):** తమ ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్' విజన్ దేశీయ, అంతర్జాతీయ సంస్థల దృష్టిని ఆకర్షిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణలో శిక్షణ పొందిన యువతకు ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయని వివరించారు. ఈ మేరకు సీఎం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇటీవల జరిగిన నియామకాల్లో ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థలో 47 మంది యువకులు ఉద్యోగాలు పొందారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పుణెలోని టాటా మోటార్స్ యూనిట్‌లో 36 మంది విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పుకొచ్చారు. అలాగే ఫాక్స్‌కాన్ సంస్థకు చెందిన ఆపిల్ ఐఫోన్ విభాగంలో 14 మంది మహిళా విద్యార్థినులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. బ్లూ కాలర్ ఉద్యోగాల రంగంలో తెలంగాణను దేశానికే కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందిస్తూ, ఉద్యోగ కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న నైపుణ్యవంతమైన మానవ వనరులు, పారిశ్రామిక అనుకూల విధానాలు, మెరుగైన మౌలిక వసతులు ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షిస్తున్నాయని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశముందని సీఎం రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

------------

# అమరావతిలో అలజడి సృష్టించే కుట్ర

## వైసిపి తీరుపై మండిపడ్డ మంత్రి నాదెండ్ల

**అమరావతి,జూన్27(ప్రజావినికిడి):**

అమరావతిలో అలజడి సృష్టించేందుకు వైసీపీ కుట్ర చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఇటీవల తమ పర్యటనలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని బట్టి ఆ పార్టీ నాయకుడు జగన్ రెడ్డికి అమరావతిపై ఎంత కక్ష ఉందో అర్థమవుతోందని తెలుస్తోందన్నారు. రైతులపై దండయాత్రలా వెళ్లి రాళ్ల దాడికి దిగడాన్ని రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. అమరావతిపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదని, జగన్ రెడ్డి పాలన ఈ ప్రాంతంలో విధ్వంసంతో ప్రారంభమైందని విమర్శించారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ.. 'రాష్ట్రానికి మూడు రాజధానులు అంటూ భూములు త్యాగం చేసిన రైతులను రోడ్డు మీదకు తెచ్చిందీ వైసీపీ ప్రభుత్వం. అమరావతి ప్రాంతంలో రైతులు నిరసనలు తెలుపుతుంటే అప్రజాస్వామికంగా వ్యవహరించింది. మహిళా రైతులను తీవ్రంగా అవమానించారు. జగన్ మెప్పు కోసం కొందరు నాయకులు ఈ ప్రాంతాన్ని శ్మశానంతో పోల్చారు. మూడు రాజధానుల విధానాన్ని రాష్ట్ర ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా తిరస్కరించారు. ఇప్పుడు జగన్ 'మావిగన్' అనే విచిత్రమైన రాజధాని గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అమరావతిలో చిన్నపాటి నిర్మాణం కూడా జరగలేదు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రానికి బలమైన రాజధానిగా అమరావతి ఉండాలనే ఉద్దేశంతో పనులను వేగవంతం చేశారు' అని అన్నారు.

# అజిత్ రెడ్డికి మెట్రో అడిషన్ ఎండిగా అదనపు బాధ్యతలు

## ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్,జూన్ 27(ప్రజావినికిడి):** సీనియర్ ఐఏఎస్ అధికారి అజిత్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా కొనసాగుతున్న ఆయనను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ అదనపు మేనేజింగ్ డైరెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఉత్తర్వుల ప్రకారం.. ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా తన బాధ్యతలను కొనసాగిస్తూనే హైదరాబాద్ మెట్రో రైల్ అదనపు ఎండీగా కూడా అజిత్ రెడ్డి విధులు నిర్వర్తించనున్నారు. అజిత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి బదిలీ చేసిన విషయం తెలిసిందే. బదిలీ అనంతరం తాజాగా ఆయనకు హైదరాబాద్ మెట్రో రైల్‌లో కీలక అదనపు బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా.. ప్రస్తుతం హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సర్ఫరాజ్ అహ్మద్ కొనసాతున్నారు. మెట్రో రైల్ ప్రాజెక్టుల నిర్వహణ, విస్తరణ పనులు వేగవంతం చేయడంతో పాటు పరిపాలనా వ్యవహారాల్లో సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ నియామకం దోహదపడుతోందని ప్రభుత్వం భావిస్తోంది.

# విమానంలో క్యాన్సర్ బాలిక మృతి

## హైదరాబాద్‌కు చికిత్స కోసం వస్తుండగా ఘటన

**హైదరాబాద్,జూన్ 27(ప్రజావినికిడి)::** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. ఇథియోపియా నుంచి క్యాన్సర్ చికిత్స కోసం హైదరాబాద్‌కు వస్తున్న ఓ బాలిక మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయింది. విమాన ప్రయాణ సమయంలో బాలిక ఆరోగ్యం ఒక్కసారిగా విషమించింది. తీవ్ర అస్వస్థతకు గురికావడంతో విమాన సిబ్బంది అత్యవసర వైద్య సహాయం అందించేందుకు ప్రయత్నించారు. ఈ మేరకు విమానం ల్యాండైన వెంటనే బాలికను శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని అపోలో ఆస్పత్రికి తరలించారు. అయితే, ఆస్పత్రికి తీసుకెళ్లే లోపే బాలిక మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో విమానాశ్రయంలో విషాద వాతావరణం నెలకొంది. చిన్నారి తల్లిదండ్రుల రోదనలు ఎయిర్‌పోర్టు ఆవరణలోని ప్రయాణికుల హృదయాలను కలిచివేశాయి. బాలిక మృతికి గల కచ్చితమైన కారణాలపై వైద్యులు, సంబంధిత అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

------------

# ప్రజల్లో ప్రశ్నించేతత్వం చచ్చిపోయిందా?

**జూన్ 27 (ప్రజావినికిడి):**
దృశ్యం సినిమాలో హీరో ఓ వ్యక్తిని చంపి మాయం చేస్తాడు. పోలీస్ అధికారి కొడుకైన అతడి ఆచూకీ కోసం పోలీసులు ఎంతగా ప్రయత్నించినా పట్టుకోలేక పోతారు. శవాన్నా మాయం చేసినా గుర్తించలేక పోతారు. ఆధారాలు లేకుండా చంపేసి, పోలీస్ స్టేషన్‌లోనే పాతిపెట్టినా కనిపెట్టలేక పోతారు. ఇప్పుడు అచ్చంగా ఇలాంటి కథే ఒకటి విజయవాడలో చోటుచేసుకుంది. సాయకృష్ణ కస్టోడియల్ డెత్ జరిగి దాదాపు నెలదాటినా ఆచూకీ కనిపెట్టడం లేదు. ఎందుకంటే మాయమైన వ్యక్తిపై రౌడీషీట్ ఉంది. అందులోనూ ఓ సామాన్యుడు. ఘనత వహించిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సాధించిన విజయమిది. జగన్ హయాంలోనూ ఓ డాక్టర్‌ను పిచ్చోడిని చేసి చంపారు. పిల్లలు మాయం అయ్యారు. పట్టించుకోలేదు. ఇకపోతే సాయికృష్ణ ఏమయ్యాడో అన్న సందర్భంలోనే తునిలో జ్ఞానేశ్వరి అనే ఓ చిన్నారి కూడా మాయం అయ్యింది. ఇప్పటికీ ఆమె ఆచూకీ కనుక్కోలేక పోయారు. నిజంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రజలు స్పందించడం లేదు. మనుషులు చస్తున్నా, మాయం అవుతున్నా సమాజాం ఎందుకో నిస్తేజంగా మారిపోయింది. హక్కుల గురించి మాట్లాడే నేతల నోళ్లు మూతపడ్డాయి. ఆందోళన చేసేవారు కనిపించడం లేదు. ఎర్రజెండాల వాళ్లకు ఏమయ్యిందో కనిపించడం లేదు. పౌరహక్కల కోసం అంటూ మాట్లాడే వారు మాయం అయ్యారు. అన్యాయాలు జరుగుతున్నా ప్రజలు ప్రశ్నించే శక్తని కోల్పోయారు. ఈ మధ్యే పుట్టిన కాక్రోచ్ జనతా పార్టీ వారు కూడా ఎక్కడా కిమ్మనడం లేదు. కొందరు ఆ మధ్య హైదరాబాద్ లో తామంతా కాక్రోచ్ అంటూ బయలుదేరారు. విజయవాడలో కస్టోడియల్ డెత్‌కు గురయ్యాడంటూ సిట్ చెప్పినా సాయికృష్ణణ వ్యవహారం గురంచి ఒక్కరు కూడా మాట్లాడడం లేదు. రాజకీయ లబ్ది కోసం వైకాపా నేతలు మాట్లాడినా అది ప ఎద్దగా ప్రభావం చూపడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో సాయకృష్ణ అనే వ్యక్తి ఇప్పటికీ కనిపించడం లేదు. పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తిని కొట్టి చంపేశారు. చంపితే శవాన్ని ఇవ్వాలి. కానీ శవాన్ని ఇవ్వలేదు. మాయం చేశారు. కాల్చేశారా పాతరేశారా లేక కృష్ణానదిలో ఉన్న మొసళ్లకు ఆహారంగా వేశారా అన్ని తెలియదు. సిట్ మాత్రం కస్టోడియల్ డెత్ అంటూ కోర్టుకు నివేదించింది. అయితే మరి శవం ఏమయ్యిందనేదే ప్రశ్న. వియజవాడలో తీవ్ర సంచలనం సృష్టిస్తున్న సాయికృష్ణ మిస్సింగ్ కేసులో, తన కుమారుడు సాయి కృష్ణ చనిపోయాడని ధృవీకరిస్తూ సిఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని ఈ నెల 19న అతని తల్లి విజయలక్ష్మి సీపీ రాజశేఖర్ బాబుకు ఫిర్యాదు చేసింది. పోలీసులు పట్టుకెళ్లినట్లు గుర్తించిన ఆమె సాయి కృష్ణ ఎక్కడున్నాడనే ప్రశ్నలకు తెరదించుతూ అతను చనిపోయడని తల్లి విజయలక్ష్మి తన ఫిర్యాదులో ధృవీకరించినట్టు తెలస్తోంది. సిఐ నాగరాజు తన కుమారుడిని తన కళ్ళెదుటే కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మే నెల మొదటి వారంలో సాయికృష్ణను పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్‌తో కృష్ణలంక,



మాచవరం పోలీసు స్టేషన్లో తీసుకొని వచ్చారని.. కృష్ణలంక స్టేషన్‌కు తెచ్చాకా సిఐ నాగరాజు తన కోడుకుని చంపేస్తాం దండ రెడీ చేసుకో అన్నారని ఆమె చెప్పుకొచ్చింది. అయితే సిఐ నాగరాజు సాయికృష్ణను మార్కాపురం నుంచి తీసుకొచ్చి కోర్టులో హాజరు పరచలేదని.. సాయి కృష్ణను అక్రమంగా నిర్బంధించి చిత్ర హింసలకు గురిచేసి తీవ్రంగా కొట్టారని ఆమె ఆరోపించింది. సిఐ నాగరాజు కొట్టిన దెబ్బలకు సాయి కృష్ణ చనిపోయాడని.. లాకప్ లో సాయి కృష్ణను కొట్టినప్పుడు అరుపులు కేకలు తాను విన్నానని ఆమె చెప్పుకొచ్చింది. తన కొడుకుని తనతో పంపమని అడిగితే.. తనపై సీఐ నాగరాజు గట్టిగా అరిచాడని ఆమె ఆరోపించింది. దీంతో ఏం చేయాలో తోచక తన చెల్లెలు ద్వారా హై కోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ ఫైల్ చేశామని.. సాయి కృష్ణ చనిపోయాడనే విషయం ఇబ్బందవుతుందని తన
కుమారుడు శవాన్ని నామరూపాలు లేకుండా తగలబెట్టారని కూడా విజయలక్ష్మి ఫిర్యాదులో పేర్కొంది. సాయి కృష్ణను చంపి ఆధారాలు లేకుండా చేసిన సిఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని విజయలక్ష్మి డిమాండ్ చేసింది. విజయలక్ష్మీ ఫిర్యాదు ఆధారంగా సిఐ నాగరాజుపై అక్రమంగా నిర్బంధించడం, ఆధారాలు ధ్వంసం చేయడం,హత్య చేసిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు సాయికృష్ణ కస్టోడియల్ డెత్ చెందాడంటూ కోర్టుకు నివేదించారు. ఈ కేసు ప్రత్యేక విచారణ బృందం అధికారులు, నిందితుడైన సీఐ నాగరాజు రిమాండ్ రిపోర్టును విజయవాడ రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు సమర్పించారు. చట్టవిరుద్ధంగా నిర్బంధించడం, పోలీస్ స్టేషన్‌లోనే దారుణంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, ఆపై ఆధారాలు దొరకకుండా శవాన్ని తగలబెట్టి మాయం చేయడం వంటి విషయాలను సిట్ నిర్ధారించింది. పోలీసుల థర్డ్ డిగ్రీ వల్లే సాయికృష్ణ చనిపోయాడని, ఆ తరువాత మృతదేహాన్ని సీఐ నాగరాజు వేరే చోటుకు తరలించి దహనం చేశారని రిమాండ్ రిపోర్టులో తెలిపింది. డిజిటల్ సాక్ష్యాలను సైతం మాయం చేయడంతో పాటు విచారణలోనూ సహకరించలేదని సిట్ కోర్టుకు తెలిపింది. నిజంగా ఇంత జరిగినా సిఎం చంద్రాబు పెద్దగా స్పందించలేదు. సిట్ వేసి మిన్నకున్నారు. ఓ మహిళ హోంమంత్రిగా ఉన్నా ఓ తల్లికి న్యాయం జరగలేదు. సాయికృష్ణ రౌడీషీటర్ అయితే, కేసులు పెట్టి బొక్కలో తోయాలి. కానీ ఉగ్రవాదిని చంపినట్లు చంపేశారు. తగులబెట్టేశారు. ఆధారాలు మాయం చేశారు. ఇంత జరుగుతున్నా, పోరాటాల గడ్డ బెజవాడ కిమ్మనడం లేదు. ఎర్రజెండా పార్టీల నోళ్ళు మూతలు పడ్డాయి. దీనిని ఓ కేసుగా పెద్దగా ఎవ్వరూ పరిగణించడం లేదని తేలింది. దీంతో ఎలాంటి సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నరో కూటమి పెద్దలు చెప్పాలి. ఓ వ్యక్తి కస్టోడియల్ డెత్ ఇప్పుడు సామాన్య వార్తగా మారడం విషాదం.

## తక్కువ ధరకు బంగారం అంటూ బురిడీ

### పారిపోతుండగా సూర్యాభాయ్ అరెస్ట్

**హైదరాబాద్,జూన్ 27 (ప్రజావినికిడి):**



గోల్డ్ మ్యాన్ సూర్యభాయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి షాద్‌నగర్ పారిపోతుండగా పోలీసులు పట్టుకున్నారు. తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానంటూ అమాయకులను సూర్య భాయ్ బురిడీ కొట్టించాడు. తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే.. ఏకంగా బాధితులపై కేసు పెట్టాడు. చివరకు అసలు రంగు బయటపడటంతో పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా గోల్డ్ మ్యాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. తక్కువ ధరకే విదేశీ బంగారం ఇస్తానంటూ అమాయకుల నుంచి సూర్య భాయ్ లక్షలాది రూపాయలను వసూలు చేసి భారీ మోసానికి తెరతీశాడు. గోల్డ్ మ్యాన్ మాటలు నమ్మి హిమాయత్‌నగర్, నీలోఫర్‌కు చెందిన బాధితులు దాదాపు రూ.30 లక్షలు ఇచ్చారు. అయితే బంగారం ఇవ్వకపోవడంతో సూర్య ఇంటికి వెళ్లిన బాధితులు.. తమ డబ్బులు తమకు తిరిగి ఇచ్చేయాలని కోరారు. దీంతో తన వద్ద ఉన్న మూడు ఐఫోన్లను ఇచ్చి వాటి విలువ రూ.10 లక్షలు అని, అలాగే రూ.20 లక్షల చెక్ ఇచ్చి బాధితులను పంపించేశాడు. అనంతరం బాధతులపైనే సూర్య భాయ్ తిరిగి పోలీసులకు ఫిర్యాదు చేశాను. తనను బెదిరించి ఫోన్ లాక్కెల్లారంటూ సూర్య భాయ్ పోలీసులను తెలిపారు. ఈ విషయంలో లోతుగా దర్యాప్తు చేసిన పోలీసులు అసలు నిజామన్ని బయటపెట్టారు. తక్కువ ధరకే బంగారం పేరుతో సూర్య భాయ్ మోసం చేశారంటూ అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసును నారాయణగూడకు బదిలీ చేశారు. అయితే అరెస్ట్ భయంతో సూర్య భాయ్ హైదరాబాద్ నుంచి పారిపోయేందుకు ప్రయత్నించగా షాద్‌నగర్‌లో పోలీసులు పట్టుకున్నారు.


## హైదరాబాద్‌లో డోనాల్డ్ ట్రంప్ అవెన్యూ

### భారత్‌కు కృతజ్ఞతలు అంటూ ట్రూత్‌తో ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్,జూన్ 27(ప్రజావినికిడి):**
భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ పక్కనున్న రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' అని పేరు పెట్టిన నేపథ్యంలో ఆయన స్పందించారు. 'ఈ విధంగా గౌరవం పొందిన అమెరికా తొలి అధ్యక్షుడిని నేను. ధన్యవాదాలు భారత్' అంటూ ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్'లో పోస్టు చేశారు. అమెరికా 250వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 23న హైదరాబాద్‌లో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ పక్కన ఉన్న రోడ్డుకు 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా నామకరణం చేశారు. ఆ ప్రత్యేక ఫలకాన్ని అమెరికా రాయబారి సెర్గియో గోర్‌తో కలిసి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆవిష్కరించారు.మెరికాకు చెందిన కీలక టెక్ కంపెనీలు అయిన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్‌లు ఈ రోడ్డుకు దగ్గర్లోనే ఉన్నాయి. ఈ పేరు మార్పును తెలంగాణ ప్రభుత్వం భారత్-అమెరికా సంబంధాలకు గుర్తింపుగా, అలాగే హైదరాబాద్ అంతర్జాతీయ సాంకేతిక కేంద్రంగా ఎదుగుతున్న నేపథ్యంలో తీసుకున్న ప్రతీకాత్మక నిర్ణయంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో ట్రంప్ ధన్యవాదాలు తెలియజేశారు.

## తిరుమల కొండపై భారీ రద్దీ... శ్రీవారి దర్శనానికి 18 గంటల సమయం

**జూన్ 27 (ప్రజావినికిడి):**




తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వారాంతపు సెలవులు కావడంతో కొండపై భారీ రద్దీ నెలకొంది. టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని అధికారులు తెలిపారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్లు పూర్తిగా నిండిపోయాయి. దీంతో భక్తుల క్యూ లైన్లు గోగర్భం డ్యామ్ సమీపంలోని ఆక్టోపస్ భవనం వరకు చేరాయి.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. క్యూ లైన్లలో గంటల తరబడి వేచి ఉన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అల్పాహారం, తాగునీరు, పాలను అందిస్తున్నారు. రద్దీని కొంతమేర తగ్గించేందుకు మధ్యాహ్నం జారీ చేయాల్సిన టైమ్-స్లాట్ టోకెన్లను రెండు గంటల ముందే విడుదల చేశారు. తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణునివాసం వద్ద కూడా టోకెన్ల కోసం భక్తులు బారులు తీరిన దృశ్యాలు కనిపించాయి.కాగా, శుక్రవారం (జూన్ 26) నాడు 81,340 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 44,874 మంది తలనీలాలు సమర్పించారు. హుండీ ద్వారా రూ. 3.76 కోట్ల ఆదాయం లభించినట్లు టీటీడీ వెల్లడించింది. వారాంతం కావడంతో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## ఆదానీ లంచం కేసులో ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం

### కేసు ఉపసహంరణకు నివేదిక ఇవ్వాలని జడ్జి ఆదేశం

**న్యూయార్క్,జూన్ 27(ప్రజావినికిడి):**
బిలియనీర్ గౌతమ్ అదానీ పై నమోదైన హై-ప్రొఫైల్ లంచం కేసులో అమెరికా ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. అదానీతోపాటు ఇతర నిందితులపై ఉన్న క్రిమినల్ ఆరోపణలను తక్షణమే కొట్టివేసేందుకు ఫెడరల్ జడ్జి నిరాకరించారు. ఈ కేసును ఎందుకు ఉపసంహరించుకోవాలని అనుకుంటున్నారో తెలుపుతూ మరింత స్పష్టమైన, వివరణాత్మకమైన నివేదికను సమర్పించాలని అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్‌ను కోర్టు ఆదేశించింది. బ్రూక్లిన్ లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి నికోలస్ గరాఫిస్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. కేసును ఉపసంహరించుకోవాలంటూ మే 18న జస్టిస్ డిపార్ట్‌మెంట్ దాఖలు చేసిన పిటిషన్ చాలా క్లుప్తంగా, ఎలాంటి బలమైన కారణాలు లేకుండా ఉందంటూ ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. కేసును ఎందుకు డ్రాప్ చేయాలనుకుంటున్నారో సరైన ఆధారాలు, కారణాలతో కూడిన నివేదికను జూలై 13 లోగా కోర్టుకు సమర్పించాలని ప్రాసిక్యూటర్లను ఆదేశించారు. భారత్‌లో సౌర విద్యుత్ ప్రాజెక్టుల




ఆమోదం కోసం ప్రభుత్వ అధికారులకు వందల మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వడానికి ప్రయత్నించారని, అలాగే అమెరికా ఇన్వెస్టర్లను తప్పుదోవ పట్టించారని గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీపై 2024లో అమెరికాలో కేసు నమోదైంది. అయితే ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ మొదటి నుంచీ తీవ్రంగా ఖండిస్తూ వస్తోంది. మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఈ కేసుపై మరింత సమయం, వనరులను కేటాయించలేమని పేర్కొంటూ కేసును పూర్తిగా ఉపసంహరించుకోవాలని జస్టిస్ డిపార్ట్‌మెంట్ భావించింది. జూన్ 24న అదానీ తరపు న్యాయవాదులు కూడా ఈ కేసు అమెరికా అధికార పరిధిలోకి రాదని, లంచం ఇచ్చినట్లు నిరూపించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ కేసును అధికారికంగా కొట్టివేయాలని కోర్టును కోరారు. అయితే దీనిపై తుది నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం నుంచి పూర్తి వివరణ కావాలని న్యాయమూర్తి స్పష్టంచేశారు. ఈ క్రిమినల్ కేసు ప్రక్రియ ఇలా ఉండగా.. దీనికి సమాంతరంగా నడుస్తున్న సివిల్ వివాదాల పరిష్కారానికి అదానీ గ్రూప్ అంగీకరించింది. ఇందులో భాగంగా గౌతమ్ అదానీ 6 మిలియన్ డాలర్లు, సాగర్ అదానీ 12 మిలియన్ డాలర్ల మేర సివిల్ సెటిల్‌మెంట్ కింద చెల్లించే ప్రతిపాదనలు కోర్టు అనుమతి కోసం వేచి ఉన్నాయి. ఇవి కాకుండా ఇరాన్ నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ దిగుమతులకు సంబంధించి అమెరికా ఆంక్షలను ఉల్లంఘించారనే ఆరోపణల పరిష్కారానికిగాను అదానీ ఎంటర్‌ప్రైజెస్ అమెరికా ట్రెజరీకి 275 మిలియన్ డాలర్లు చెల్లించడానికి ఒప్పుకుంది.

## రీసెర్చ్ పేపర్ల ఉపసంహరణ

### : ప్రపంచంలో చైనా తర్వాత భారత్ రెండో స్థానం

**జూన్ 27 (ప్రజావినికిడి):**



అంతర్జాతీయ పరిశోధన రంగంలో అగ్రగామిగా ఎదగాలని ఆకాంక్షిస్తున్న భారత్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. పరిశోధన పత్రాల ఉపసంహరణ (రిట్రాక్షన్)లో అంతర్జాతీయ స్థాయిలో మన దేశం రెండో స్థానంలో నిలవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. 2025 సంవత్సరానికి సంబంధించి ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో పరిశోధన పత్రాలను వెనక్కి తీసుకున్న తొలి పది విశ్వవిద్యాలయాల జాబితాలో ఏకంగా ఆరు భారతీయ వర్సిటీలు ఉండటం గమనార్హం. ఈ వివరాలను 'రిట్రాక్షన్ వాచ్' డేటాబేస్ వెల్లడించింది.ఈ నివేదిక ప్రకారం, 2025లో చైనా 1,701 పరిశోధన పత్రాల ఉపసంహరణతో ప్రథమ స్థానంలో ఉండగా, భారత్ 887 రిట్రాక్షన్లతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనల్లో మన దేశం వాటా కేవలం 5 శాతమే అయినప్పటికీ, ఉపసంహరణల్లో మాత్రం 21 శాతం వాటాను కలిగి ఉండటం పరిశోధనల నాణ్యతా ప్రమాణాలపై పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది.ఈ జాబితాలో చెన్నైలోని అన్నా యూనివర్సిటీ 161 రిట్రాక్షన్లతో అంతర్జాతీయంగా మొదటి స్థానంలో నిలిచింది. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం టెక్నికల్ యూనివర్సిటీ (160), సవీత ఇన్‌స్టిట్యూట్ (159) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ 104 రిట్రాక్షన్లతో ఐదో స్థానంలో నిలవగా, లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ 98 ఉపసంహరణలతో ఆరో స్థానంలో నిలిచింది.నాణ్యత ప్రమాణాలను విస్మరించి పరిశోధన పత్రాలను ప్రచురించడమే ఈ దుస్థితికి ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. పరిశోధనలో లోపాలు, అవాస్తవిక ఫలితాలు, కృత్రిమ మేధ (ఏఐ) వాడకం వంటి కారణాల వల్ల పలు జర్నళ్లు ఈ పత్రాలను తిరస్కరించాయి. ఈ పరిణామాలను తీవ్రంగా పరిగణించిన కేంద్ర ప్రభుత్వం, 2025 నుంచి నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)లో రిట్రాక్షన్లకు పెనాల్టీలు విధించడం వంటి కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది.

## ఆంథ్రోపిక్ ఏఐ మోడల్‌పై పాక్షికంగా ఆంక్షల ఎత్తివేత

**జూన్ 27 (ప్రజావినికిడి):**
అగ్రశ్రేణి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంస్థ ఆంథ్రోపిక్‌కు అమెరికా ప్రభుత్వం నుంచి పాక్షిక ఊరట లభించింది. జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా ఇటీవలే నిషేధించిన శక్తివంతమైన 'క్లాడ్ మైథోస్ 5' ఏఐ మోడల్‌ను పరిమితంగా వినియోగించుకునేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఎంపిక చేసిన కొన్ని విశ్వసనీయ అమెరికన్ సంస్థలకు మాత్రమే ఈ యాక్సెస్‌ను పునరుద్ధరిస్తున్నట్లు స్పష్టం చేసింది.సరైన భద్రతా ప్రమాణాలను అమలు చేస్తున్న నేపథ్యంలో, విశ్వసనీయ భాగస్వాములకు క్లాడ్ మైథోస్ 5 మోడల్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు అనుమతిస్తున్నట్లు వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ శుక్రవారం రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామంపై ఆంథ్రోపిక్ స్పందిస్తూ, సైబర్ డిఫెండర్లు, కీలక మౌలిక సదుపాయాల కల్పన సంస్థలకు వీలైనంత త్వరగా యాక్సెస్ కల్పిస్తామని వెల్లడించింది.ఈ నెల 12న మైథోస్ 5, ఫేబుల్ 5 అనే రెండు మోడళ్లపై అమెరికా ప్రభుత్వం నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ ఏఐ మోడళ్లలోని భద్రతా లోపాలను ఆసరాగా చేసుకుని హ్యాకర్లు లేదా ఇతర దురుద్దేశపూరిత శక్తులు సైబర్ దాడులకు పాల్పడే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. మైథోస్ 5 ప్రధానంగా సైబర్ సెక్యూరిటీ, పరిశోధనల కోసం ఉద్దేశించినది కాగా, ఫేబుల్ 5ను సాధారణ వినియోగదారుల కోసం అదనపు భద్రతా ఫీచర్లతో రూపొందించారు.గత కొద్ది రోజులుగా ఆంథ్రోపిక్ ప్రతినిధులు, వాణిజ్య శాఖ మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఈ తాజా నిర్ణయం వెలువడింది. సుమారు 100 అమెరికన్ కంపెనీలు, ఫెడరల్ ఏజెన్సీలకు ఈ పరిమిత అనుమతి లభించింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, ట్రంప్ పరిపాలనలో అధునాతన 'ఏఐ' మోడళ్లపై ప్రభుత్వ పర్యవేక్షణ పెరుగుతోందనడానికి ఇది నిదర్శనం. ఓపెన్‌ఏఐ వంటి ఇతర సంస్థలు కూడా ప్రభుత్వ పర్యవేక్షణలోనే తమ కొత్త మోడళ్లను పరిమితంగా విడుదల చేస్తున్నాయి. ప్రస్తుతం మరో మోడల్ అయిన ఫేబుల్ 5పై నిషేధం కొనసాగుతుండగా, దానిపై కూడా చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే సానుకూల ఫలితం వస్తుందని ఆంథ్రోపిక్ ఆశాభావం వ్యక్తం చేసింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ రద్దు



ఐర్లాండ్ పర్యటనను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన భారత్ 34 పరుగుల తేడాతో ఓడి ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. ఐర్లాండ్ విధించిన 183 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా ఛేదించలేకపోయింది. 148 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. భారత్ జట్టులో అభిషేక్ శర్మ మినహా అంతా విఫలమయ్యారు.అయితే ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ అనూహ్యంగా రద్దయ్యింది. ఐర్లాండ్ బౌలర్ లియామ్ మెక్‌కార్తీ వేసిన 8వ ఓవర్‌లో సింగిల్ తీయడం ద్వారా అభిషేక్ శర్మ 19 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ సమయంలో అభిషేక్ శర్మ స్కోర్‌ను 50 గా చూపించడంతో అతను సెలెబ్రేట్ చేసుకున్నాడు. భారత ఆటగాళ్లు కూడా డగౌట్‌లో నిలబడి అభిషేక్‌ను అభినందించాడు.ఆ మరుసటి బంతికే డీప్ మిడ్ వికెట్‌లో బెంజమిన్ కల్లిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ సమయంలోనూ స్కోర్ కార్డులో అభిషేక్ శర్మ స్కోర్‌ను 20 బంతుల్లో 50 పరుగులుగా చూపించారు. అయితే రెండో ఓవర్‌లో లెగ్ బై సవరణ కారణంగా అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ కాస్త 49 పరుగులుగా మారింది. భారత ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో ఐర్లాండ్ పేసర్ జయ్ మూంద్రా వేసిన ఆఖరి బంతి షార్ట్ ఫైన్ లెగ్ వైపు వెళ్లగా అభిషేక్ శర్మ సింగిల్ తీసాడు.ఆన్ ఫీల్డ్ అంపైర్ దానిని బ్యాట్‌కు తగిలిన పరుగుగా ప్రకటించాడు. కానీ అది లెగ్ బై అని తేలడంతో అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ నుంచి ఆ పరుగును తొలగించారు. దాంతో అతని హాఫ్ సెంచరీ కాస్త 49 పరుగులకు తగ్గింది.183 పరుగుల లక్ష్య ఛేదనలో అభిషేక్ శర్మ ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. సంజూ శాంసన్(5), ఇషాన్ కిషన్(1), శ్రేయస్ అయ్యర్(3) పవర్ ప్లేలోనే వెనుదిరిగినా తనదైన శైలిలో బ్యాటింగ్‌తో చెలరేగాడు. కానీ అతన్ని మెక్‌కార్తీ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి భారత్ పతనాన్ని శాసించాడు. ఆ తర్వాత తిలక్ వర్మ(21 బంతుల్లో 3 ఫోర్లతో 19), వాషింగ్టన్ సుందర్(12 బంతుల్లో 9) విఫలమవ్వగా.. శివమ్ దూబే(25) కాస్తా పోరాడాడు. కానీ ఐర్లాండ్ బౌలర్లు అవకాశం ఇవ్వకుండా వరుసగా వికెట్లు తీసి భారత్ పతనాన్ని శాసించారు. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్‌పై ఐర్లాండ్‌కు ఇదే తొలి విజయం. 11 ప్రయత్నాల తర్వాత భారత్‌ను ఓడించి ఐర్లాండ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇరు జట్ల మధ్య రెండో టీ20 ఆదివారం జరగనుంది.

# ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయలేదు

## టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్

మిడిల్ ఓవర్లలో ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయకపోవడం తమ పతనాన్ని శాసించిందని టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. మిడిల్ ఓవర్లలో కట్టడిగా బౌలింగ్ చేసి ప్రత్యర్థిని 140 పరుగులకు కట్టడి చేసి ఉంటే లక్ష్యాన్ని ఛేదించడం సులువయ్యేదని తెలిపాడు.రెండు టీ20ల సిరీస్‌లో భాగంగా ఐర్లాండ్‌తో శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన భారత్ 34 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శ్రేయస్ అయ్యర్..బ్యాటింగ్ కంటే బౌలింగ్ వైఫల్యమే తమ ఓటమికి ప్రధాన కారణమని చెప్పుకొచ్చాడు. గ్రౌండ్‌కు తగ్గట్లు బౌలింగ్ చేయాలేకపోయామని తెలిపాడు.'ఆరంభంలో మా బౌలర్లు చాలా బాగా బౌలింగ్ చేశారు. వారికి పిచ్ నుంచి స్వింగ్ లభించింది. రెండు వికెట్లు కూడా తీశారు. దాంతో మాకు అద్భుతమైన ఆరంభం దక్కింది. కానీ మిడిల్ ఓవర్లలో మా ప్రణాళికలను సరిగ్గా అమలు చేయలేకపోయాం. ఈ గ్రౌండ్ బౌండరీలు చాలా చిన్నవని తెలిసినప్పటికీ, స్ట్రెయిట్ షాట్లు ఆడేలా బంతులు వేసాం. డెత్ ఓవర్లలో మా బౌలర్లు తిరిగి పుంజుకున్నారు. మాకు లభించిన ఆరంభాన్ని బట్టి చూస్తే.. ఐర్లాండ్‌ను 140 పరుగులకు కట్టడి చేసి ఉంటే ఛేజ్ చేయడానికి సులువయ్యేది. ఫలితం ఎలా ఉన్నప్పటికీ.. ఇక్కడ ఆడటం ఒక గొప్ప అనుభవం. ఈ వాతావరణ పరిస్థితుల్లో ఆడే అవకాశం మాకు దక్కింది. పిచ్ ఎలా ఉందనే దానిపై ఒక స్పష్టమైన అవగాహన వచ్చింది. కెప్టెన్‌గా నాకైతే ఇది మంచి అనుభవమే. సుదీర్ఘ విరామం తర్వాత ఆడటం వల్ల కూడా మా జట్టు కాస్త తడబడింది. ఈ మ్యాచ్ ఫలితాన్ని వీలైనంత త్వరగా మర్చిపోయి.. తదుపరి మ్యాచ్ కోసం సిద్ధమవుతాం. అయితే ఈ ఓటమి నుంచి మేం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. తదుపరి మ్యాచ్‌లో సరికొత్త ఉత్సాహం,రెట్టింపు బలంతో బరిలోకి దిగుతాం.హర్షిత్ రాణా , శివమ్ దూబే అద్భుతంగా బౌలింగ్ చేశారు. పిచ్ నుంచి వారికి సహకారం లభించింది. శివం విషయానికి వస్తే.. అతను గతంలోనూ చాలా కీలకమైన ఓవర్లు వేశాడు. అందువల్ల నేను అతన్ని ఎల్లప్పుడూ సపోర్ట్ చేస్తాను. నేను దేశవాళీ క్రికెట్‌లోనూ అతనితో కలిసి ఆడాను కాబట్టి అతని బలాలు, బలహీనతలు నాకు బాగా తెలుసు. అలాగే హర్షిత్ రాణా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. గాయం నుంచి కోలుకుని వచ్చి.. ఈ స్థాయిలో రాణించడం చాలా గొప్ప విషయం.క్రికెట్‌లో ఈ విషయాన్ని అంత తేలికగా తీసుకోలేం. మైదానంలోకి అడుగుపెట్టగానే మ్యాచ్‌లు గెలవడం సాధ్యం కాదు. ఇక్కడ కష్టపడాలి, ఆ క్షణంలో ఆటపైనే దృష్టి పెట్టాలి. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా.. ఎప్పుడూ ప్రస్తుతంలోనే జీవించాలి. ప్రత్యర్థిని దెబ్బతీసే అవకాశం వచ్చినప్పుడు, దాన్ని ఖచ్చితంగా ఉపయోగించుకోవాలి. ఏ ఒక్క క్షణాన్ని లేదా పరిస్థితిని



కూడా ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు. తదుపరి మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం.'అని అయ్యర్ చెప్పుకొచ్చాడు.ఈ గెలుపుతో ఐర్లాండ్ చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్‌పై తొలి విజయాన్ని నమోదు చేసింది. గత 8 ప్రయత్నాల్లో దక్కని విజయం ఈ మ్యాచ్‌లో వరించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 182 పరుగులు చేసింది. అనంతరం భారత్ 18.5 ఓవర్లలో 148 పరుగులకు ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. అభిషేక్ శర్మ(20 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 49) రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఐర్లాండ్ బౌలర్లలో మ్యాట్ హోల్డర్డ్(3/28), మాథ్యూ హంఫ్రేస్(3/38) మూడేసి వికెట్లతో భారత్ పతనాన్ని శాసించారు.



# రెండో మ్యాచ్‌కు టీమిండియాలో 3 కీలక మార్పులు

తొలి టీ20 మ్యాచ్‌లో పసికూన ఐర్లాండ్ చేతిలో తగిలిన ఘోర పరాజయం తర్వాత భారత క్రికెట్ జట్టు యాజమాన్యం అప్రమత్తమైంది. సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే రెండో మ్యాచ్‌లో ఖచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి రావడంతో, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ తుది జట్టులో మూడు కీలక మార్పులు చేయడానికి సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది.మొదటి పోరులో ప్రపంచ ఛాంపియన్ హోదాకు ఏమాత్రం తగని రీతిలో టీమిండియా ఓటమి పాలవ్వడం అభిమానులతో పాటు మాజీ ఆటగాళ్లను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. బౌలింగ్ విభాగంలో క్రమశిక్షణ లోపించడం, బ్యాటింగ్‌లో చేతులెత్తేయడం జట్టు పతనానికి దారితీశాయి. ఈ నేపథ్యంలోనే తప్పులను సరిదిద్దుకుంటూ శనివారం జరగబోయే రెండో పోరు కోసం భారత్ సరికొత్త వ్యూహాలతో బరిలోకి దిగుతోంది. ఇందులో భాగంగానే ఫామ్‌లో లేని ఆటగాళ్లను పక్కనబెట్టి, యువ రక్తాన్ని మైదానంలోకి దించాలని మేనేజ్‌మెంట్ గట్టి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.తొలి మ్యాచ్‌లో ఘోరంగా విఫలమై, ప్రపంచ రికార్డు స్థాయిలో పరుగులు సమర్పించుకున్న పేసర్ ప్రసిద్ధ్ కృష్ణపై వేటు పడటం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.

# 2027 వరల్డ్ కప్‌కు రోహిత్ శర్మ వద్దు!

## మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్

టీమ్ఇండియా వన్డే జట్టులో మార్పులు చేర్పులపై ఎప్పుడూ ఏదో ఒక కాంట్రవర్సీ నడుస్తూనే ఉంటుంది. వచ్చే నెలలో ఇంగ్లాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్ కోసం సెలక్టర్లు జట్టును ప్రకటించారు. ఈ జట్టులో సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మకు చోటు దక్కడంతో రాబోయే 2027 వన్డే వరల్డ్ కప్ ప్రణాళికలపై అప్పుడే ఒక టాక్ మొదలైంది. మరో ఏడాదిన్నరలో జరగనున్న ఈ మెగా టోర్నీ సమయానికి రోహిత్ ఫామ్ అలాగే ఫిట్‌నెస్ ఎలా ఉంటాయనే దానిపై రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. యశస్వీ జైస్వాల్ లాంటి యువ ఆటగాళ్లు గట్టి పోటీ ఇస్తున్న టైమ్‌లో రోహిత్‌ను కొనసాగిస్తారా లేదా అన్నది అసలు ప్రశ్న. ఇదే విషయంపై మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఒక స్పోర్ట్స్ ఛానెల్‌లో జరిగిన చర్చలో '2027 వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ ఆడే ఛాన్స్ ఉందా' అని యాంకర్ అడిగిన ప్రశ్నకు మంజ్రేకర్ చాలా ఓపెన్‌గా సమాధానం ఇచ్చారు. తాను చెప్పే మాటలు వివాదాస్పదం అవుతాయని తనకు తెలుసని, కానీ తాను ఎవరి గురించీ పట్టించుకోనని ఆయన అన్నారు. మనం ఇప్పుడు 2026 మధ్యలో ఉన్నామని, కానీ ఆ వరల్డ్ కప్ 2027 చివర్లో జరుగుతుందని గుర్తుచేశారు. ఆ సమయానికి ఇండియన్ టీమ్ దగ్గర చాలా ఆప్షన్స్ ఉంటాయని విరాట్ కోహ్లీ తన ఫిట్‌నెస్‌తో గట్టి పోటీ ఇస్తున్నాడని వివరించారు.జట్టును ఎంపిక చేసేటప్పుడు కేవలం



రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ లాంటి సీనియర్ల గురించే ఆలోచించడం కరెక్ట్ కాదని మంజ్రేకర్ అభిప్రాయపడ్డారు. 'ఇండియన్ క్రికెట్ భవిష్యత్తుకు ఏది మంచిది' అనే కోణంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 50 ఓవర్ల ఫార్మాట్‌లో ఓపెనింగ్ చేయడం అనేది జట్టులో స్ఫూర్తినిచ్చే ప్రోగ్రామ్ లాగా చూడాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ గురించి మాత్రమే ఆలోచించడం సరైన పద్ధతి కాదని ఆయన చాలా క్లియర్‌గా చెప్పారు.వన్డే ఫార్మాట్‌లో ఓపెనింగ్ చేసే అవకాశాన్ని ఫామ్‌లో ఉన్న కుర్రాళ్లకు ఇవ్వాలని మంజ్రేకర్ అన్నారు. కనీసం మరో 5 నుంచి 10 ఏళ్ల పాటు కెరీర్ ఉన్న యువ ఆటగాళ్లను ఓపెనర్లుగా ఎంకరేజ్ చేస్తే జట్టుకు ఎంతో లాభం చేకూరుతుందని వివరించారు. ఈ లెక్కలన్నీ పరిగణనలోకి తీసుకుంటే 2027 వరల్డ్ కప్ స్క్వాడ్‌లో తన ఛాయిస్ రోహిత్ శర్మ కానేకాదని మంజ్రేకర్ చాలా క్లారిటీగా తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. జట్టు ప్రయోజనాల దృష్ట్యా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే తాను ఈ మాటలు చెబుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఇంగ్లాండ్‌తో జరగనున్న ఈ వన్డే సిరీస్ కోసం బీసీసీఐ ఇప్పటికే జట్టును ప్రకటించింది. గాయం కారణంగా అఫ్గానిస్థాన్ సిరీస్‌కు దూరమైన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మళ్లీ జట్టులోకి వచ్చాడు. రోహిత్ శర్మ విరాట్ కోహ్లీలతో పాటు స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా జట్టులో చేరాడు. బుమ్రా నేతృత్వంలోని పేస్ విభాగంలో అర్ష్‌దీప్ సింగ్ ప్రసిద్ధ్ కృష్ణ హర్షిత్ రాణా గుర్నూర్ బ్రార్ లాంటి యువ బౌలర్లు ఉన్నారు. అలాగే స్పిన్ డిపార్ట్‌మెంట్‌ను కుల్దీప్ యాదవ్ అక్షర్ పటేల్ వాషింగ్టన్ సుందర్ చూసుకోనున్నారు. వికెట్ కీపర్లుగా కేఎల్ రాహుల్ ఇషాన్ కిషన్ ఎంపికయ్యారు. సెలక్టర్లు ప్రకటించిన ఈ వన్డే జట్టులో సీనియర్లు కుర్రాళ్ల కాంబినేషన్ చాలా బాగుందని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ ప్రశంసించారు. సీనియర్ ఆటగాళ్లతో కలిసి ఆడే అవకాశం రావడం కుర్రాళ్లకు ఎంతో కలిసి వస్తుందని ఆయన అన్నారు. రాబోయే జనరేషన్ ఆటగాళ్లు తమ టాలెంట్ నిరూపించుకోవడానికి ఈ ఇంగ్లాండ్ టూర్ ఒక అద్భుతమైన అవకాశం అని తెలిపారు. సీనియర్ ఆటగాళ్లతో కలిసి డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం వల్ల యంగ్ ప్లేయర్లు ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటారని గావస్కర్ చెప్పుకొచ్చారు.

# హైదరాబాద్ హ్యాట్రిక్ విజయాలు

టీజీ20 లీగ్‌లో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. ఉప్పల్ వేదికగా శనివారం మెదక్ ఫాల్కన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. ఫలితంగా 46 పరుగుల తేడాతో విజయం సాధించింది. 241 పరుగుల భారీ ఛేదనలో మెదక్ 20 ఓవర్లలో 194-9కు పరిమితమైంది. విక్రమ్ నాయక్ (75 పరుగులు) హాఫ్ సెంచరీ చేయగా, రవితేజ (31 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. హైదరాబాద్ బౌలర్లలో అజయ్ దేవ్ 4 వికెట్లతో ప్రత్యర్థిని శాంసించాడు. ప్రణవ్ వర్మ 2, శ్రీనికేత్, నితిన్ నాయక్ చెరో 1 వికెట్ పడగొట్టారు. భారీ హాఫ్ సెంచరీతో చెలరేగిన హైదరాబాద్ బ్యాటర్ సాయి వికాస్ రెడ్డికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.భారీ ఛేదనలో మెదక్‌కు తొలి ఓవర్లోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ నమన్ అగర్వాల్ (0) ను అజయ్ దేవ్ ఔట్ చేశాడు. 6.2 ఓవర్ వద్ద ఇషాన్ శర్మను ప్రణవ్ వర్మ పెవిలియన్‌కు చేర్చాడు. కానీ మరోవైపు క్రీజులో కుదురుకున్న విక్రమ్ హాఫ్ సెంచరీ సాధించాడు. దీంతో మెదక్ గేమ్‌లోనే ఉంది. అయితే 12.1 ఓవర్ వద్ద విక్రమ్‌ను నితిన్ నాయక్‌ను ఔట్ చేశాడు. క్రీజు నుంచి బయటకు వచ్చి షాట్ ఆడిన విక్రమ్‌ను కీపర్ స్టంపౌట్ చేశాడు. ఆ తర్వాత కెప్టెన్ రవితేజ కాసేపు పోరాడాడు. అతడిని అజయ్ వెనక్కిపంపాడు. ప్రణవ్ వర్మ 16వ ఓవర్లో నౌమన్ అహ్మద్ (2)ను ఔట్ చేశాడు.17వ ఓవర్లో మరోసారి



అజయ్ హైదరాబాద్‌కు బ్రేక్ ఇచ్చాడు. ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీశాడు. తొలి బంతికి బన్ని జగన్ (1)ను ఔట్ చేయగా, మూడో బంతికి శృంజిత్ రెడ్డి (2)ని పెవిలియన్‌కు చేర్చాడు. ఇలా క్రీజులోకి వచ్చిన బ్యాటర్లను స్వల్ప వ్యవధిలోనే ఔట్ చేయడంతో మెదక్ కష్టాల్లో పడింది. ఒక దశలో ఆలౌట్ అవుతుందని అనిపించింది. కానీ ఎర్రం వరుణ్ (38 పరుగులు) మెరుపు ఇన్నింగ్ ఆడాడు. అతడు 18వ ఓవర్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్స్ బాదాడు. దీంతో ఆ ఓవర్లో మెదక్‌కు 23 పరుగులు వచ్చాయి. జోరుమీదున్న అతడిని తర్వాతి ఓవర్ రెండో బంతికి అజయ్ బోల్తా కొట్టించాడు. దీంతో మెదక్ తొమ్మిదో వికెట్ కోల్పోయింది. ఇక ఆఖరి ఓవర్లో నాలుగు పరుగులే వచ్చాయి. ఓవరాల్‌గా నాలుగు ఓవర్ల కోటాలో అజయ్ 20 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు.అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 240 పరుగులు చేసింది. ఓపెనర్లు సాయి వికాస్ రెడ్డి (93) భారీ ఇన్నింగ్స్‌తో రాణించగా, కెప్టెన్ అభిరథ్ రెడ్డి (59) మరోసారి హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. గణేశ్ గడుగు (22 పరుగులు, 7 బంతుల్లో) మెరిశాడు. మెదక్ బౌలర్లలో విక్రమ్ నాయక్, అబ్బాస్ చెరో 2, ఎర్రం వరుణ్, కార్తికేయ, రవితేజ, అశ్విన్ రామ్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.కాగా, ఈ విజయంతో టీజీ20 లీగ్ చరిత్రలో హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసిన తొలి జట్టుగా హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ రికార్డు సృష్టించింది. ఇప్పటిదాగా ఈ టోర్నీలో హైదరాబాద్ మూడు మ్యాచ్‌లు ఆడగా, మూడింట్లోనూ నెగ్గింది. మరే ఇతర జట్టు కూడా ఇప్పటిదాకా వరుసగా మూడు విజయాలు నమోదు చేయలేదు. ఇక ఈ విజయంతో పాయింట్ల పట్టికలో హైదరాబాద్ జట్టు అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ప్రస్తుతం 6 పాయింట్లతో హైదరాబాద్ టాప్‌లో ఉంది. మరోవైపు, ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్‌లు ఆడిన మెదక్‌కు ఇది హ్యాట్రిక్ ఓటమి. ఆ జట్టు తొలి మ్యాచ్‌లో వరంగల్‌పై నెగ్గింది. ఆ తర్వాత వరుసగా ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రంగారెడ్డి, పాలమూరు, హైదరాబాద్ జట్లపై ఓడిపోయింది.



# సరికొత్త చరిత్ర సృష్టించిన కేప్ వెర్డే


2026 ఫిఫా ప్రపంచ కప్‌లో కేప్ వెర్డే సరికొత్త చరిత్ర సృష్టించింది. గ్రూప్ హెచ్ నుంచి ఈ జట్టు నాకౌట్ దశకు అర్హత సాధించింది. ఇప్పటిదాకా మూడు మ్యాచ్‌లు ఆడిన కేప్ వెర్డే ఒక్క మ్యాచ్‌లోనూ ఓటమి లేకుండా అన్నీ డ్రా చేసుకుంది. ఫలితంగా మూడు పాయింట్లతో ఈ గ్రూప్ నుంచి నాకౌట్‌కు దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఫిఫా ప్రపంచ కప్‌లో నాకౌట్ దశకు అర్హత సాధించిన అత్యంత చిన్న దేశంగా కేప్ వెర్డే రికార్డు కొట్టింది. ఈ దేశ జనాభా 5 నుంచి 5.50 లక్షల మధ్యే కావడం గమనార్హం! ఈ ఫిఫా వరల్డ్‌కప్‌లో ఆడడం కేప్ వెర్డెకు ఇదే తొలిసారి కావడం విశేషం. ఫిఫాలో తొలిసారే ఆడుతున్న ఆ జట్టు అద్భుత ప్రదర్శన కనబరుస్తుంది. గ్రూప్ హెచ్ లో స్పెయిన్, ఉరుగ్వే, సౌది అరేబియా జట్లతో పాటు కేప్ వెర్డే ఉంది. ఇప్పటికే స్పెయిన్, ఉరుగ్వే లాంటి బలమైన జట్లను నిలువరించిన వెర్డే తాజాగా సౌది అరేబియాతో మ్యాచ్‌ను కూడా డ్రా చేసుకుంది. దీంతో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో మూడు డ్రాలతో పట్టికలో (3 పాయింట్లు) రెండో స్థానం సొంతం చేసుకుంది. అలాగే ఒక్క మ్యాచ్‌లో కూడా విజయం సాధించకుండానే నాకౌట్‌కు చేరిన జట్టుగానూ కేప్ వెర్డే అరుదైన ఘనత సాధించింది. ఇలాంటి సందర్భాలు ఫిఫా చరిత్రలో చాలా అరుదుగా నమోదు అయ్యాయి. 1958లో వేల్స్, 1990లో ఐర్లాండ్, నెదర్లాండ్స్ అలాగే 1998లో చిలీ జట్లు 3 పాయింట్లతో నాకౌట్ దశకు చేరుకున్నాయి. ఇక 2010లోనూ ఇలాంటి సందర్భం జరిగినా, అప్పుడు న్యూజిలాండ్ నాకౌట్‌కు వెళ్లలేదు.



# రాకాలో లో రష్మిక

## నెగెటివ్ షేడ్‌లో ఉంటుందని ప్రచారం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'రాకా' గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక క్రేజీ అప్‌డేట్ తెగ హల్‌చల్ చేస్తోంది. 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన అల్లు అర్జున్, రష్మిక మందన్న హిట్ కాంబో ఈ సినిమాతో మరోసారి రిపీట్ కాబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో బలమైన వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈసారి వీరిద్దరి కాంబినేషన్ మరింత విభిన్నంగా ఉండబోతోందని సమాచారం.




ఇప్పటివరకు బన్నీతో కేవలం రొమాన్స్ చేసిన రష్మిక, ఈ సినిమాలో సరికొత్తగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందని ప్రచారం సాగుతోంది. కథను పూర్తిగా మలుపు తిప్పే ఒక కీలకమైన పాత్ర కోసం దర్శకుడు అట్లీ ఆమెను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముంబైలో జరుగుతున్న భారీ యాక్షన్ షెడ్యూల్‌లో రష్మిక కూడా జాయిన్ అయినట్లు బాలీవుడ్ వర్గాల సమాచారం. 'పుష్ప' సిరీస్ బ్లాక్‌బస్టర్ హిట్ అవ్వడంతో అల్లు అర్జున్‌కి రష్మిక ఒక 'లక్కీ చార్మ్' అని, అందుకే ఆమెను ఈ ప్రాజెక్ట్‌లోకి తీసుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. కాగా, ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రధాన నాయికగా నటిస్తుండగా, రష్మికతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుక్ ఖాన్ కూడా ఈ సినిమాలో ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో మెరవనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రేజీ తారాగణంతో అంచనాలను పెంచేస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై చిత్ర యూనిట్ నుండి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# మైత్రీ మూవీ మేకర్స్‌లో నవీన్ పోలిశెట్టి



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పోలిశెట్టి తన తదుపరి క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించేందుకు సర్వం సిద్ధం చేసుకున్నాడు. 'అనగనగా ఒక రాజు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, వంద కోట్ల క్లబ్‌లో చేరి తన మార్కెట్ స్టామినాను నిరూపించుకున్న నవీన్.. తన కొత్త సినిమాను లైన్‌లోపెట్టాడు. అగ్ర నిర్మాణ సంస్థ అయిన మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతుంది. నవీన్ పోలిశెట్టి మార్కెట్ పరిధిని దృష్టిలో ఉంచుకుని ఈ కలయికపై మైత్రీ సంస్థ చాలా నమ్మకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రాకముందే నవీన్ పోలిశెట్టి సోషల్ మీడియా వేదికగా చేసిన ఒక వినూత్న ప్రమోషన్ ప్రస్తుతం నెట్టింట సంచలనంగా మారింది. సినీ ఇండస్ట్రీలోని నలుగురు టాప్ కమర్షియల్ డైరెక్టర్స్ ప్రశాంత్ నీల్, సుకుమార్, లోకేష్ కనగరాజ్, మరియు రిషబ్ శెట్టిలతో కలిసి దిగిన ఒక అదిరిపోయే ఫన్నీ రీల్‌ను ఆయన షేర్ చేశాడు. ఈ దర్శకుల సినిమాల బాక్సాఫీస్ వసూళ్లను ఉద్దేశిస్తూ.. దీనిని తన కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన 'రూ. 5000 కోట్ల ఫ్రేమ్' అని నవీన్ చమత్కరించాడు. ఈ వైరల్ వీడియో ద్వారా మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో తన తదుపరి చిత్రం రాబోతోందని నవీన్ క్లారిటీ ఇచ్చాడు. దీనికి స్పందనగా మైత్రీ మూవీ మేకర్స్ కూడా నవీన్‌ను తమ ప్రొడక్షన్ ఫ్యామిలీలోకి ఆహ్వానిస్తూ.. ఒక ఫుల్-ఆన్ ఎంటర్‌టైనర్ లోడింగ్ అవుతోందని వెల్లడించింది. అయితే ఈ సరికొత్త ప్రాజెక్ట్‌ను పూర్తి స్థాయి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించ నున్నారు. 'సైరన్' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తమిళ దర్శకుడు ఆంటోనీ భాగ్యరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు సినీ వర్గాల్లో గట్టి ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం స్క్రిప్టింగ్, ప్రీ-ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసిన చిత్ర బృందం, త్వరలోనే షూటింగ్‌ను ప్రారంభించి, వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్లాన్ చేస్తోంది. నవీన్ పోలిశెట్టి అద్భుతమైన కామిక్ టైమింగ్, ఆంటోనీ భాగ్యరాజ్ టేకింగ్, మరియు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువల కలయికలో రాబోతున్న ఈ చిత్రంపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఇరుముడి కట్టు పాట 29న విడుదల




మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న డివోషనల్ డ్రామా 'ఇరుముడి'. మైత్రీ మూవీ మేకర్స్, టి-సిరీస్ సంయుక్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్‌ను చిత్ర బృందం ప్రకటించింది. ఈ సినిమా నుంచి మొదటి పాట 'ఇరుముడి కట్టు' పాటను జూన్ 29వ తేదీన ఉదయం 11:07 గంటలకు విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ఈ ఆగస్ట్ 21న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తుండగా, సాయి కుమార్, బేబీ నక్షత్ర, విష్ణుశర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాలో రవితేజ సరికొత్త డివోషనల్ లుక్‌లో కనిపించనున్నారు. ఒక తండ్రి, కూతురి మధ్య ఉండే ఎమోషనల్ బాండింగ్, అయ్యప్ప స్వామి మాల ధారణ ద్వారా ఒక వ్యక్తి జీవితంలో వచ్చే ఆధ్యాత్మిక మార్పుల చుట్టూ ఈ కథ తిరగనుంది. రవితేజ కెరీర్‌లోనే ఇదొక విభిన్నమైన చిత్రంగా నిలవబోతోంది.

# తమిళ చిత్ర పరిశ్రమలో మరో విషాదం

## నటుడు, దర్శకుడు భాగ్యరాజ్ హఠాన్మరణం



తమిళ చిత్ర పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నటుడు, దర్శకుడు కె.భాగ్యరాజ్ (73) కన్నుమూశారు. గుండెపోటుతో శనివారం ఉదయం చెన్నైలో తుదిశ్వాస విడిచారు. తమిళ, తెలుగు భాషల్లో 75కు పైగా చిత్రాల్లో ఆయన నటించారు. 25 సినిమాలకు దర్శకత్వం వహించారు. అంతేకాదు.. సంగీత దర్శకుడిగా సింగర్‌గా కూడా ఆయన అలరించారు. చివరిగా ఆయన '35 చిన్న కథ కాదు', శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన 'కుబేర' చిత్రంలో సాధు పాత్రలో కనిపించారు. తమిళనాడులోని ఈరోడ్ జిల్లా వెల్లాంకోయిల్‌లో ఆయన జన్మించారు. 1981లో నటి ప్రవీణను వివాహం చేసుకున్నారు. కామెర్ల వ్యాధితో ఆమె 1983లో మరణించారు. ఆ తర్వాత 1984లో పూర్ణిమ జయరామ్‌ను పెళ్లాడారు. వీరిద్దరికీ ఇద్దరు సంతానం. కొడుకు శంతను భాగ్యరాజ్ హీరోగా చేస్తున్నారు. కూతురు శరణ్య 'పారిజాతం' వంటి కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా నటించారు. ప్రముఖ దర్శకుడు భారతీరాజా వద్ద '16 వయదినిలే' (తెలుగులో పదహారేళ్ల వయసు) చిత్రానికి సహాయ దర్శకుడిగా కెరీర్ ప్రారంభించారు భాగ్యరాజ్. ఆ సినిమాలో ఒక చిన్న పాత్రలోనూ మెరిశారు. 1979లో 'సువరిల్లాద చిత్రంగళ్' సినిమాతో దర్శకుడిగా మారారు. ఆ తర్వాత హీరోగా, దర్శకుడిగా ఆయన చేసిన ప్రయోగాలన్నీ సక్సెస్ అయ్యాయి. 'అన్థా 7 నాట్కళ్' (రాధా కళ్యాణం), 'ముంధానై ముడిచ్చు' (మూడు ముళ్లు), 'దూరల్ నిన్ను పోచ్చు' వంటి చిత్రాలు బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచాయి. తమిళంలో ఆయన రూపొందించిన ఎన్నో కథలు తెలుగు, హిందీ భాషల్లోకి రీమేక్ అయ్యాయి. అమితాబ్ బచ్చన్ నటించిన 'ఆఖరి రాస్తా' చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే భాగ్యరాజ్ అందించడం విశేషం. భాగ్యరాజ్ కేవలం సినీ రంగానికే పరిమితం కాలేదు. ఆయన 'భాగ్యవారపత్రిక'కు సంపాదకుడిగా వ్యవహరించడమే కాకుండా పలు నవలలు కూడా రచించారు. కథా రచయితగా, దర్శకుడిగా, నటుడిగా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించి దక్షిణ భారత సినీ పరిశ్రమలో ప్రత్యేక స్థానం సంపాదించారు. భాగ్యరాజను ఇండియన్ సినిమాలో 'కింగ్ ఆఫ్ స్క్రీన్ ప్లే' అని పిలుస్తుంటారు. భాగ్యరాజ్ మరణంతో తమిళ సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతిపట్ల సినీ ప్రముఖులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు.

# ఇడుపు కాయితం మూటీ టైటిల్‌పై రచ్చ

## టైటిల్ మార్చేది లేదన్న బన్నీవాసు




ఒక సినిమా విడుదలైన తర్వాత అందులోని పాత్రలు, సన్నివేశాలు, సంభాషణలపై చర్చ.. వివాదాలకు దారి తీయడం ఇప్పటివరకూ చూశాం. ఇటీవల కాలంలో టైటిల్‌తోనే చర్చకు దారితీసిన మూవీ 'ఇడుపు కాయితం'. సోషల్ మీడియాలో పనిగట్టుకుని కొందరు పెట్టిన పోస్టులు వివాదానికి దారితీశాయి. సినిమా భాష, యాస, టైటిల్స్ విషయంలో రెండు వర్గాలుగా విడిపోయి.. ఒకరిపై ఒకరు ఆరోపణలు, విమర్శలకు దిగారు. ఈ క్రమంలో చిత్ర నిర్మాత బన్నీ వాస్ స్పందించారు. ఇది ఒక ప్రాంతానికి పరిమితమయ్యే కథ కాదని, కథను బట్టే టైటిల్ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వివాదం నేపథ్యంలో టైటిల్, కథను మార్చే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఏ సినిమాకైనా కథ, దాని నేపథ్యం బట్టే టైటిల్ ఉంటుంది. దీనిపై ఇక చర్చ అనవసరం. షూటింగ్ పూర్తయి విడుదలైన తర్వాత సినిమానే మాట్లాడుతుంది. ఆంధ్రా, తెలంగాణ ఎవరైనా సరే సినిమా నచ్చితేనే చూస్తారు. నచ్చకపోతే చూడరు. నేను చేయాల్సింది సినిమాను బాగా తీయడంపై దృష్టి పెట్టడమే. ప్రస్తుతం ఈ వివాదం వల్ల సినిమాకు కొంత ఇబ్బంది కలిగిన మాట వాస్తవం. రేపు సినిమా బాగుంటే అన్నీ సర్దుకుంటాయి. ఇది ఒక ప్రాంతానికి పరిమితమయ్యే కథ కాదు. నాకు పూర్తి నమ్మకం ఉంది. దర్శకుడు వచ్చిన ప్రాంతం, చూసిన వాస్తవ సంఘటనల నుంచి రాసుకున్న కథ ఇది అన్నారు. ప్రియదర్శి, నాగదుర్గ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి వంశీరెడ్డి దొండపాటి దర్శకుడు. ఇడుపు కాయితం అంటే విడాకుల పత్రం.. భార్యాభర్తలు విడిపోవడానికి పెద్దల సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పంద పత్రం. ఇప్పుడు దంపతులు విడిపోవాలనుకుంటే కోర్టులు చుట్టూ తిరుగుతున్నారు. కానీ, కొద్ది కాలం కిందట కలిసి బతకలేమని నిర్ణయించుకున్న దంపతులు పెద్ద మనుషుల సమక్షంలో విడిపోవడానికి ఒక ఒప్పందం చేసుకునే వారు. దీన్నే ఇడుపు కాయితం అని పిలిచేవారు. ఇప్పటికీ తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇడుపు కాయితం రాసుకొని విడిపోతున్న జంటలున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తున్న పదాల్లో 'ఇడుపు కాయితం' ఒకటి. ప్రియదర్శి హీరోగా తెరకెక్కుతున్న కొత్త సినిమా టైటిల్‌గా ఈ పదాన్ని ప్రకటించిన తర్వాత దీనిపై పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. కొందరు ఈ పదానికి అర్థం ఏమిటని వెతుకుతుండగా, మరికొందరు దీనిపై సోషల్ మీడియాలో చర్చలు, వాదోపవాదాలు మొదలుపెట్టారు. దీంతో 'ఇడుపు కాయితం' అనే పదం ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చింది.

-----------

# టాలీవుడ్‌లో అదృష్టాన్ని పరీక్షించుకోనున్న 'వందేమాతరం' తనయుడు



టాలీవుడ్‌లో వారసుల రాక కొత్తేమీ కాదు. ఇప్పటికే ఎంతో మంది స్టార్లు, టెక్నీషియన్ల పిల్లలు ఇండస్ట్రీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో యువకుడు చేరాడు. ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ కుమారుడు సుస్వర తరంగ్ హీరోగా వెండితెరకు పరిచయం కాబోతున్నాడు.సుస్వర తరంగ్ హీరోగా వీరేష్ కోకా దర్శకత్వంలో ఓ రొమాంటిక్ థ్రిల్లర్ తెరకెక్కుతోంది. సురవి విజన్స్ బ్యానర్‌పై పి. చక్రధర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా శుక్రవారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు డాలీ క్లాప్ కొట్టగా, గంటా రవితేజ (టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు కుమారుడు) కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ నిర్మాత నల్లమలుపు బుజ్జి చిత్రబృందానికి స్క్రిప్ట్ అందజేశారు.ఈ చిత్రంలో సుస్వర తరంగ్ సరసన దివ్యాని మొండల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఎస్. చంద్రశేఖరన్ సినిమాటోగ్రాఫర్‌గా, బిబిన్ అశోక్ సంగీత దర్శకుడిగా, నిరంజన్ దేవరమానే ఎడిటర్‌గా వ్యవహరించనున్నారు. ఈ నెల 29 నుంచి సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని చిత్ర యూనిట్ వెల్లడించింది. తండ్రిలాగే తనయుడు కూడా ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకుంటాడో లేదో చూడాలి.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613